ANDHRA JYOTHI. VIJAYAWADA. Regd No. 375. ★★★ Telephone: 1345.

Dept. of Information & Public Relations, Hyd. A. P.

చందారేట్లు

	నెలవారీ చందా	పోస్టులో
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

పత్రికలకు చందాలు: ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు
సకాలంలో చేసిఇవ్వగలము
ప్రకటనలకు ప్రముఖ దినపత్రిక ప్రాముఖ్యత
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

120030

సంపుటి 2 : : సంచిక 240 || విజయవాడ, మార్చి 5. 1962 సోమవారం || 6 పేజీలు 7 సయా పైసలు

బర్మాలో పార్లమెంట్ ఉభయ సభల రద్దు-నె విన్ సైనిక ప్రభుత్వ చర్య

ప్రదర్శనలు, ఊరేగింపులను కూడా నిషేధిస్తూ ఉత్తరువు

ఆకస్మికంగా జరిగిన తిరుగుబాటు గట్టిపడుతున్న సూచనలు

రంగూన్ మార్చి 4—

బర్మా పార్లమెంటు ఉభయ సభలను సైనిక ప్రభుత్వం నిన్న రద్దుచేసింది. పాక్, కచిన్, కయా కరెన్ రాష్ట్ర శాసనసభలను కూడా రద్దుచేశారు.

ఉభయ సభల సభ్యులను మార్చి మూడవ తేదీపరకు జీతాలు తీసుకోవాలని ప్రభుత్వం కోరింది.

ఎటువంటి ప్రదర్శనలు, ఊరేగింపులు జరపరాదని, ఇందుపల్ల శాంతి సద్భావాలకు భంగం కలుగుతుందని ప్రభుత్వం రేడియో ద్వారా బౌద్ధ భిక్షువులకు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాజకీయపార్టీలపట్ల ప్రభుత్వవిధానాన్ని నిర్ణయించే నిమిత్తం, నేడు సైనిక ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సమావేశానికి అయిదుగురు ప్రతినిధుల చొప్పున పంపాలని ప్రభుత్వం ప్రధాన రాజకీయ పక్షాలను కోరింది.

ఊను నాయకత్వానగల యూనియన్ పార్టీ, ఉ బాస్వే అధినేతగావున్న ఫాసిస్టు వ్యతిరేక ప్రజా స్వాతంత్ర్యమంద్రి, కమ్యూనిస్టు అనుకూలమైన నేషనల్ యునైటెడ్ ఫ్రంట్ నేడు బర్మాలో ప్రధాన రాజకీయ పార్టీలు.

నె విన్ "మొసలికన్నీరు"

బర్మా మాజీ ప్రెసిడెంట్ సావో స్వేథైక్ కుమార్తెడు మరణించినందుకు తన సంతాపం తెలుపుతూ సైనిక ప్రభుత్వం అధ్యక్షుడు జనరల్ నె విన్ ఒక సందేశం పంపాడు.

గడచిన శుక్రవారంనాడు సైనికదళాలు మాజీ ప్రెసిడెంట్ గృహాన్ని చుట్టి ముట్టినప్పుడు ఒక సైనికుడు ప్రేల్చిన తుపాకి గుండు తగిలి ఆయన (మాజీ ప్రెసిడెంట్) కుమార్తెడు మరణించాడు.

ఇరది భౌతిక శరీరానికి నేడు అంత్యక్రియలు జరుగుతాయి. ఇరది తల్లి ప్రస్తుతం బ్రిటన్‌లో వున్నది. తండ్రి జెయిలులో వున్నాడు.

గూఢచారి దళాధిపతి కర్నల్ స్వామింత్ మాజీ ప్రెసిడెంట్ ఇంటికి వెళ్ళి, ఆయన రెండవ కుమారునికి ఈ సందేశం అందజేశారు.

సైనిక విద్రోహం: మరికొన్ని వివరాలు

మొన్న బర్మాలో జరిగిన సైనిక విద్రోహంలో ఆరుపందల మంది సైనికులు, రెండు టాంకులను మాత్రమే వుపయోగించడం జరిగిందని సైనికవర్గాలవారు తెలియజేశారు

ఈ సైనిక విద్రోహంలో ఒకేఒక వ్యక్తి మరణించడం జరిగింది. అతడు మాజీ ప్రెసిడెంట్ సావో స్వేథైక్ కుమారుడు సావో థైక్ ఇతని తలలోకితుపాకీగుండు తగిలింది.

తాను తలపెట్టిన ఆకస్మికమైన "తిరుగుబాటు" జయప్రదమైనదని జనరల్ నె విన్ నిన్న రేడియోలో మాట్లాడుతూ అన్నాడు. తన అధ్యక్షతన సైనిక ప్రభుత్వం ఏర్పడినట్టు నిర్బంధంలో వున్న ప్రధాని ఊనుకు జనరల్ నె విన్ తెలియ జేశాడు.

మొన్న అరెస్టు అయిన బర్మా ప్రెసిడెంట్ విన్ మూంగ్ 1957 లో ఆ పదవిని స్వీకరించారు. అంతకు పూర్వం ఆయన సైదూనికశాఖ మంత్రిగా వుండేవారు

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో ఆయన ఇండియాలోని బ్రిటిష్ సైన్యంలో పనిజేశారు.

1948 లో బర్మా రిపబ్లిక్ అయినప్పటి నుంచి ఆయన మంత్రివర్గ సభ్యుడుగా వుంటూ వచ్చారు.

మరికొందరు మంత్రుల విడుదల

నిన్న సాంస్కృతిక వ్యవహారాలమంత్రి, పరెనో వ్యవహారాలమంత్రి, సమాచారశాఖ మంత్రి, ప్రతినిధుల సభా స్పీకర్, మరి ఇద్దరు మంత్రులు విడుదల అయినారు. వీరిని సైనిక ప్రభుత్వం మొన్న అరెస్టు చేసింది.

బర్మా కొత్తప్రభుత్వం విదేశాంగ విధానం

తాటస్థ్యాన్ని అనుసరిస్తుందట

రంగూన్, మార్చి 4—ప్రత్యక్షతాటస్థ్య విధానాన్ని అనుసరిస్తూ, అన్ని దేశాలతో స్నేహసంబంధాలను కలుపుకొనడమే కొత్త బర్మీస్ ప్రభుత్వ విధానమని మొన్న సాయంకాలం ఒక ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనలో బర్మా సైనిక విప్లవ సమితి తన విదేశాంగ విధానాన్ని వివరించింది.

శాంతి పరిరక్షణకు, అన్ని దేశాలపట్ల స్నేహ సహకారాలు నెలకొనడానికి తాము తీవ్రకృషి చేస్తామని, ఐక్యరాజ్య సమితిని, దాని ఆశయాలను పూర్తిగా బలపరుస్తామని రక్షణ విధానాన్ని అనుసరిస్తామని ఆ ప్రకటనలో విశదీకరించారు.

ఆర్. కృష్ణన్

టెన్నిస్ పోటీలకు ఏలూరు రాక

ఏలూరు, మార్చి 4—ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు నేడిక్కడ ప్రారంభమైనవి. ఈ పోటీలలో అఖిలభారత టెన్నిస్ చాంపియన్ ఆర్. కృష్ణన్ మొట్టమొదటిసారిగా 'ఆంధ్రప్రదేశ్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటున్నాడు.

ఆయనతోపాటు అఖిలభారత ఖ్యాతిగాంచిన ప్రేమజిత్‌లాల్, ముఖర్జీ, అక్తార్ అలీ ప్రముఖులు కూడా ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

నాలుగవ శ్రేణి ఆటగాడు బాలసుబ్రహ్మణ్యం, వి. కె. పార్థసారథి, జె. ప్రభాకర్‌లు కూడా ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

సెమిఫైనల్స్‌లో ఆర్. కృష్ణన్ అక్తార్ అలీతో పోటీచేస్తారు. ఉద్యోగుల క్లబ్‌లో జరగనున్న ఈ పోటీలకు విస్తృత సన్నాహాలు జరిపారు. అవసరమైతే ఈ పోటీలను రాత్రిపూట కూడా నిర్వహించడానికి ఏర్పాట్లుచేశారు.

ఏలూరు మునిసిపాలిటీ ఆర్. కృష్ణన్‌కు పౌరసన్మానం ఏర్పాటు చేస్తున్నది.

లోకసభ

వివిధ పార్టీల బలాబలాలు

4 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు

పార్టీ పేరు		లోకసభ
కాంగ్రెసు	....	341
డిమాక్రాట్లు	....	29
పి. ఎస్. పి	....	10
జనసంఘం	...	15
స్వతంత్ర	....	18
కమ్యూనిస్టు	....	5
డి. ఎం. కె	....	7
అకాలీ	....	3
ఆర్. ఎస్. పి	....	—
సమత పరిషత్తు	....	4
ఫార్వర్డ్ బ్లాక్	....	2
ఇండిపెండెంట్స్	....	28
ముస్లిం లీగ్	....	2
రామరాజ్య	....	2
జార్ఖండ్	....	3
రిపబ్లికన్లు	....	3

దేశం మొత్తం అసెంబ్లీ ఫలితాల ప్రకటన పూర్తి

2,904 స్థానాలలో కాంగ్రెస్‌కు 1,768 లభ్యం

న్యూఢిల్లీ, మార్చి 4— కాశ్మీర్‌లో 19, మిగిలిన రాష్ట్రాలలో మరొక 7 స్థానాలకు తప్ప మిగిలిన అసెంబ్లీ సీట్ల ఫలితాల ప్రకటన పూర్తి అయింది, ఫలితాలు ప్రకటించిన మొత్తం 2,904 స్థానాలలోను 1,768 స్థానాలు కాంగ్రెసుకు లభించాయి

కాశ్మీర్‌లోని 19, మిగిలిన రాష్ట్రాలలోని 7 స్థానాలకు పోలింగ్ తరువాత జరుగుతుంది.

ఇప్పుడు ప్రకటించిన స్థానాలలో స్వతంత్రపార్టీకి 167, కమ్యూనిస్టులకు 152, పి. ఎస్.పి.కి 149, జనసంఘంకు 115 సీట్లు లభించాయి.

జమ్ము, కాశ్మీర్ శాసనసభలో ప్రకటించిన 56 స్థానాలలో జాతీయ మహాసభకు 55 లభించాయి.

1957 వ సంవత్సరంలో కాంగ్రెస్‌కు 1913 స్థానాలు రాగా ఈ సంవత్సరం 1768 మాత్రమే వచ్చాయి.

కమ్యూనిస్టుపార్టీకి గత ఎన్నికలలో 107 స్థానాలు, ఈసారి 153 స్థానాలు లభించాయి.

జనసంఘంకు రెండవ జనరల్ ఎన్నికలలో 46 స్థానాలు రాగా ఈసారి 115 వచ్చాయి. పి. ఎస్. పి కి 1957 సంవత్సరంలో 188 రాగా ఈసారి 149 మాత్రమే వచ్చాయి.

ఇండో-పాక్ సంబంధాలు

ప్రెసిడెంట్ అయూబ్‌తో శ్రీ బౌల్స్ చర్చలు

కరాచీ, మార్చి 4— కెనెడీ ప్రత్యేక సలహాదారు శ్రీ చెస్టర్ బౌల్స్ నేటి సాయంకాలం ఇక్కడ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌తో ఉభయులకు ఆసక్తిగల సమస్యలపై చర్చలు జరిపారు.

కాబూల్‌నుంచి నిన్న రాత్రి ఇక్కడకి వచ్చిన శ్రీ బౌల్స్ కాశ్మీర్ సమస్య దృష్ట్యా ఇండో-పాక్ సంబంధాల గురించి కూడా ప్రెసిడెంట్ అయూబ్‌తో చర్చలు జరిపినట్టు విశ్వసిస్తున్నారు.

ప్రెసిడెంట్ కెనెడీ, ఆయన సతీమణి వాషింగ్టన్ డి. సి. లో డెమొక్రాటిక్ పార్టీ ఇటీవల చేసిన విందుకు హాజరైనప్పటి దృశ్యం

శిఖరాగ్రసభ పట్ల నెహ్రూ వైఖరి: కృశ్చెవ్ హర్షం

లండన్, మార్చి 4—

"జెనీవాలో జరగనున్న నిరాయుధీకరణ సంభాషణల ప్రత్యేక ప్రాముఖ్యాన్ని మాతోపాటు మీరు కూడా గుర్తించినందుకు నేను హర్షిస్తున్నాను" అని ప్రధాని కృశ్చెవ్ ప్రధాని నెహ్రూకు ఒక సందేశం పంపినట్టు మాస్కో రేడియో నిన్న ప్రసారం చేసింది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిరాయుధీకరణ సంఘానికి అప్పగించిన సమస్యల పరిష్కారానికి బాధ్యతగల నాయకులు ముఖాముఖి చర్చలు జరపవలెనని ప్రధాని నెహ్రూ కూడా భావించినందుకు ప్రధాని కృశ్చెవ్ తన సంతృప్తిని వ్యక్తపరిచారని మాస్కో రేడియో వివరించింది.

శ్రీ నెహ్రూకు పంపిన సందేశంలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణను బలపరుస్తూ మీరు చేసిన ప్రసంగాలను మా దేశ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకొన్నారు. మానవాళి మనుగడకు సాధ్యమైనంతత్వరలో ఒక ఒడంబడికను కుదుర్చుకొనవలె నన్న మీ అభిప్రాయంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము."

పటిష్టమైన నిరాయుధీకరణపై మూడు, నాలుగు సంవత్సరాలలో ఒక ఒడంబడిక జరగకపోతే అప్పటికి సమయం మించవచ్చునని 1959 లో అమెరికాలో తాను ప్రధాని నెహ్రూను కలుసుకొన్నప్పుడు ఆయన వ్యక్తపరచిన అభిప్రాయాన్ని కూడా కృశ్చెవ్ ఉదహరించారు.

బ్రిటిష్ నౌకలో పేలుడు ప్రమాదం

ఎనిమిదిమంది దుర్మరణం

లండన్, మార్చి 4— 'పెరీనా' అనే బ్రిటిష్ టాంకర్ నౌక ఇంబసు గదిలో పేలుడు సంభవించి ఇద్దరు నౌకాధికారులు, ఆరుగురు ఇతర ఉద్యోగులు మరణించారని తెలియవచ్చింది.

ఈ సంఘటన ఇండియా పశ్చిమ తీరంలో నిన్న ఈ నౌక ప్రయాణం చేస్తూ ఉండగా సంభవించినదట.

పేలుడు అనంతరం చెలరేగిన మంటలను వెంటనే ఆర్పివేశారు. కాని, నౌక మాత్రం ఇప్పుడే ప్రయాణం చేయలేదని తెలియవచ్చింది.

'పెక్సిల్లా' అనే నౌక 'పెరీనా'ను బొంబాయికి నేడు చేర్చగలదని తెలియజేశారు.

బందరువద్ద బస్సు బోల్తా

పది మందికి తీవ్రంగా గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 4—ఇక్కడికి సమీపానవున్న సింగరాయపాలెంవద్ద నిన్న సాయంకాలం రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు చెందిన బందరు-భీమవరం బస్సు ఒకటి బందరు వస్తూవుండగా ప్రమాదవశాత్తు రోడ్డుప్రక్కన వున్న తాటిచెట్టుకు ఢీకొని బోల్తాపడినట్టు తెలియవచ్చింది.

ఈ ప్రమాదంలో పదిమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. వారిని బందరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్చారు. వారు కాకా చాలమంది ఇతరులకు కూడా స్వల్పంగా గాయాలు తగిలాయి. బస్సు పూర్తిగా దెబ్బతిన్నది.

ముందు షాకిల్‌పిన్ ఊడిపోయి స్టీరింగ్ స్వాధీనం తప్పిపోవడంవల్ల పల్లపు ప్రాంతానికి వెళ్ళి, తాటిచెట్టును ఢీకొని, బస్సు బోల్తాపడిందని, గాయాలు తగిలిన ప్రయాణీకు లందరిని ఆసుపత్రిలో చేర్చారని, ఎవ్వరికీ ప్రాణాపాయం కలుగలేదని అక్కడకు వెళ్ళి పరిశీలించి వచ్చిన బందరు డిపో సీనియర్ ట్రాఫిక్ ఇనస్పెక్టర్ శ్రీ సిహెచ్. పి వెంకట్రావు "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియజేశారు.

రైతు యువకులకు శిక్షణ కేంద్రాలు

అత్యవసరమని కేంద్రమంత్రి వివరణ

మద్రాసు, మార్చి 4—

వ్యవసాయదారులకు శిక్షణకేంద్రాలను దేశమంతటా నెలకొల్పాలని, కేంద్ర వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన యువజన రైతుసంఘం సప్తమ వార్షిక మహాసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో డాక్టర్ దేశముఖ్ ప్రసంగిస్తూ, వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి విషయమై వ్యవసాయక సాహిత్యాన్ని, రైతులకు అందజేసే కంటే, ఈ శిక్షణ కేంద్రాలు అత్యంత ఉపయుక్తం కాగలవని తెలియజేశారు.

దేశంలో వివిధ రైతు సంఘాలను విస్తృతపరచడంలోనేగాక, వ్యవసాయోత్పత్తులను స్థిరతరంగా అభివృద్ధి చేయడానికి, యా యువజన రైతుసంఘం, యువకులైన వ్యవసాయదారుల శక్తి సామర్థ్యాలను వినియోగించడానికి తగువిధంగా తోడ్పడాలని ఆయన కోరారు.

సహకారోద్యమం విస్తృతం కావడానికి కొన్ని రాష్ట్రాలలో తగిన ప్రోత్సాహం కొరవడిందని చెబుతూ సమాజాభివృద్ధి శాఖతో యువజన రైతు సంఘానికి సిడిమ బలీయమైన సహకారం ఉండాలని డాక్టర్ దేశముఖ్ ఉద్బోధించారు.

యువకులైన వ్యవసాయదారులకు తగిన ప్రోత్సాహ మివ్వడంలో గల అవసరాన్ని డాక్టర్ దేశముఖ్ నొక్కి చెబుతూ, వ్యవసాయరంగంలో ఉత్పత్తి లక్ష్యాలు ఫలప్రదం కావాలంటే ఒక్క వ్యవసాయదారుల వలననే కాలేపని విశదం చేశారు.

గ్రామీణప్రాంతాలకు త్వరితగతిని విద్యుచ్ఛక్తి తదితర సౌకర్యాలను విస్తృతపరచిన పక్షంలో వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికై అనేకమంది యువకులు పాల్గొన గలరని ఆయన వాక్రుచ్చారు.

అనంతరం, ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేసిన మద్రాసు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ప్రసంగిస్తూ ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఆధ్వర్యాన నడుపబడుచున్న "ఆకలి నుంచి విముక్తి" అనే పథకాన్ని యువజన రైతు సంఘం వారు చేపట్టాలని కోరారు.

ఇటువంటి జాతీయమహాసభలను ఏర్పాటు చేయడాన్ని తాను హర్షిస్తున్నానని శ్రీ భక్తవత్సలం చెబుతూ, దేశంలోని కొన్ని ప్రాంతాలలో వేళ్ళూటు ధోరణిగల శక్తులు తలఎత్తుతున్న ఈ సమయంలో దేశసమైక్యతను పటిష్టం చేయడానికి ఇటువంటి జాతీయ మహాసభలు తోడ్పడగలవని తాను భావిస్తున్నానన్నాడు.

నేపాల్‌లో విప్లవకారులదాడులు

బిర్‌గంజ్ పట్టణంలో కర్ఫ్యూ విధింపు

ఖట్మాండూ, మార్చి 4—ఇటీవల పోలీసు, సస్త్రాస్త్ర కేంద్రాలపై తిరుగుబాటుదారులు దాడులు జరిపిన బిర్‌గంజ్ పట్టణంలో కర్ఫ్యూను విధించారు.

కిందటి మంగళవారంనాడు బీర్‌గంజ్ జెయిల్, స్టేట్‌బ్యాంకు ఆఫీసులపై దాడి జరిగిన తర్వాత సైనికులు, పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

మంగళవారంరాత్రి సుమారు 10-30 గంటలకు జెయిల్‌పై తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారని, జెయిల్‌గస్తీ జవానులు తిరుగు కాల్పులు జరపగా తిరుగుబాటుదారులు స్టేట్‌బ్యాంకు బ్రాంచిపై కాల్పులు ప్రారంభించారని, ఇందులో మరణాలు, అరెస్టులు గాని సంభవించలేదని ఖట్మాండూ పత్రిక ఒకటి నేడు ప్రచురించింది.

స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. మసాని మార్చి 3 వ తేదీన ఒక ప్రకటన చేస్తూ స్వతంత్రపార్టీతో గణతంత్ర పరిషత్తు విలీనీకరణ సాధించినట్టు తెలియజేసినారని బొంబాయి వార్త.

పశ్చిమ న్యూగినీ సమస్యా పరిష్కారం

అమెరికా అధికారుల ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 4—పశ్చిమ న్యూగినీ సమస్యపై హాలెండ్, ఇండొనీషియాల మధ్య ఏర్పడిన వివాదం శాంతియుతంగా పరిష్కారం కాగలదన్న కొత్త ఆశాభావాన్ని అమెరికా అధికారులు నేడు వ్యక్తపరిచారు.

నిన్న ప్రెసిడెంట్ కెనెడీ, కొండదు ఉన్న రాష్ట్రాధికారులతో దచ్చి విదేశాంగమంత్రి డాక్టర్ జోనెవ్ ఎన్స్ జరిపిన చర్చలు బాగా జరిగాయని వీరు పేర్కొన్నారు.

తమ సంభాషణలు శాంతియుత పరిష్కారానికి దారితీయగలవని తాను ఆశిస్తున్నట్టు దచ్చి విదేశాంగమంత్రి ప్రెసిడెంట్ కెనెడీతో చర్చలు జరిపిన తరువాత అన్నారు.

"ఇండియాలో సుస్థిర ప్రజాస్వామ్యం"

జనరల్ ఎన్నికలపై బాల్టిమోర్ పత్రిక వ్యాఖ్య

బాల్టిమోర్, మార్చి 4—ఇండియాలో జరిగిన మూడవ జనరల్ ఎన్నికలనుబట్టి ఆ దేశంలో స్వేచ్ఛా ప్రభుత్వం వ్రేళ్ళు నాటుకున్నాయన్న విషయం స్థిరపడిపోయిందని బాల్టిమోర్ పత్రిక "సన్" నిన్న పేర్కొంది.

ప్రపంచంలోకెల్లా పెద్దప్రజాస్వామ్యమైన ఇండియాలో ప్రజాస్వామ్యం పనిచేయదని కొందరువాదించారని, కాని ఇప్పుడు ఆదేశం దృష్టి ఆరోపియ, రాష్ట్రప్రభుత్వాలను ఎన్నుకొన్నదని ఆ పత్రిక ఒక వ్యాసంలో వివరించింది.

"ఇండియా దోషుల సమస్యలు, వ్యక్తుల సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి రహస్య ఓటింగ్ హక్కును వినియోగించడం ప్రజలే వీ నేర్చుకున్నారు. ఇండియాలో స్వేచ్ఛా ప్రభుత్వం వ్రేళ్ళు పాతుకున్నది.

"అక్కడ మరొక రకం ప్రభుత్వం ఏర్పడవచ్చునని భావించడానికి ఏ మాత్రం ఆధారాలులేవు" అని "సన్" పత్రిక ఉద్ఘాటించింది.

వ్యక్తి పూజపై చైనాకు రష్యా మందలింపు

ఆ తత్వాన్ని అధిగమించడం కమ్యూనిస్టుల అంతర్జాతీయ బాధ్యత అని స్పష్టీకరణ

లండన్ మార్చి 4—

వ్యక్తిపూజను, దాని అవలక్షణాలను అధిగమించడం కమ్యూనిస్టులైన వారందరి అంతర్జాతీయ బాధ్యత అని మాస్కో రేడియో చైనా ప్రజలకు స్పష్టం చేసింది.

ఇటీవల జరిగిన సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో పోలెండ్, హంగరీ ప్రజలు స్టాలిన్ వ్యక్తి పూజను నిరసించడంలో రష్యాను సమర్థించారని వ్యతిరేకించిన వారు ఒక అల్బేనియనులు మాత్రమేనని ఈ రేడియో పేర్కొన్నది.

22 వ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రాధాన్యాన్ని గురించి మాస్కో రేడియో పరుగన చేస్తున్న ప్రసారాలలో ఇదొకటి.

మాస్కో రేడియో ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"వ్యక్తి పూజకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ఆంతరంగిక సమస్య అని భావించడం పూర్తిగా పొరపాటు. వ్యక్తి పూజను, దాని అవలక్షణాలను ఎదుర్కొని, అధిగమించడం కమ్యూనిస్టులైన వారందరి అంతర్జాతీయ బాధ్యత.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం వ్యక్తి పూజను నిరసించినప్పటికీ దాని అవలక్షణాలు ఇంకా కలవని మాస్కో రేడియో పేర్కొన్నది.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

జారల్‌వద్ద పింగాణీ ఉత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం

అందాలా, మార్చి 4— అందాలా-పండీ ఘర్‌రోడ్డులో వున్న జారల్ గ్రామంలోని సర్వోదయ ఆశ్రమంలో నెలకొల్పిన పింగాణీ ఉత్పత్తి కేంద్రానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కేంద్రాన్ని గ్రామీణాభివృద్ధి పథకంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ గ్రామీణ ప్రజలకు ఉపజీవనోపాధిగా వుపయుక్తం కాగలదు.



"మహా బడాయిలు కొట్టారు, చివరికి డిపాజిట్ కూడా దక్కలేదు. నాకు, అమ్మాయికి నగలేనా చేయించారు కాదు."

కొత్తపేటలో కాంగ్రెసు విజయోత్సవం

పదివేల మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు

అంబాజీపేట, మార్చి. 4—శ్రీ మంతెన వెంకట సూర్య సుబ్బరాజు ఆసెంబ్లీకి ఎన్నికైన సందర్భంలో కొత్తపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు విజయోత్సవాలు జరుపుకున్నారు. శ్రీ సుబ్బరాజు కూడా తన నియోజకవర్గంలోని 36 గ్రామాలను సందర్శించి, ఓటర్లకు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు శ్రీ సుబ్బరాజుకు అఖండ స్వాగతమిచ్చి, ఊరేగింపులు జరపడం ద్వారా తమ ఆనందోత్సాహాలను తెలియజేశారు.

ఈ సందర్భంలో మార్చి 1 వ తేదీ సాయంకాలం కొత్తపేట హైస్కూలు ఆవరణలో బహిరంగ సభ జరిగింది. సభకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీదెందులూరి వీరభద్రరావు అధ్యక్షత వహించారు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకందుకూరి సూర్యనారాయణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. సోమసుందరశాస్త్రి మున్నగు ప్రముఖులు ప్రసంగించారు.

ఈ సభానంతరం సుమారు పదివేల మందితో ఊరేగింపు జరిగింది. దానికి శ్రీయుతులు వీరభద్రరావు, సూర్యనారాయణ, బండారు వెంకట్రాజు ప్రభృతులు నాయకత్వం వహించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక

కలకత్తా, మార్చి 4— పశ్చిమ బెంగాల్ కొత్త అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యులు పార్టీ నాయకుని ఎన్నుకొనే నిమిత్తం మార్చి 9 వ తేదీ సమావేశం కాగలరని నిన్న ఇక్కడ తెలిసింది.

కొత్త ప్రభుత్వం మార్చి 11 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుందని భావిస్తున్నారు

కాన్పూరు మునిసిపల్ కార్పొరేషనకు చెందిన పారిపద్యశాఖ పనివారలు నలభై గంటల తర్వాత మార్చి 3 వ తేదీ సాయంకాలం సమ్మెను విరమించినట్టు కాన్పూరు వార్త.

డాక్టర్ చలం సమాధానాలు

(3 వ పేజి తరువాయి)

నిలువుల లోతువరకు ఎర్రగరపనేల. తర్వాత సున్నపురాయి. లోట 20 సంవత్సరాలు కలది. అలాగే కుంకుడుచెట్లు కూడా, ఆకులు రాలి, కొమ్మలు ఎండి చనిపోతున్నవి. వీటిని రక్షించుకునే మార్గం తెలుపగోర్తాను.

సమాధానం. చెట్లను పరీక్షచేసి, కాండ మూలమీద రంధ్రాలు కనిపిస్తే వాటిలోకి కిరోసిను పంపుచేసి పైన మూసివేయాలి. ఒక వేళ అలాంటి రంధ్రాలు కనిపింపక పోయిన పక్షంలో, వేళ్ళను నిమటోడ్ పురుగులలాంటివి నాశనంచేస్తూ వుండవచ్చు కాబట్టి వేళ్ళచుట్టూరానున్న మట్టిని త్రవ్వి వాటిని పరిశీలించాలి. వేళ్ళలో గూళ్ళుకట్టుకొని నిమటోడ్ పురుగు లున్నవని అనుమానంకలిగిన పక్షంలో అచట ఆల్డ్రిన్ లేక డయాల్డ్రిన్‌ను చల్లాలి. ఈ రెండూగాక పోతే మీ నేలలో ఏదో లోపముండి తీరాలి. వ్యవసాయ శాఖాధికారులచే పరీక్ష చేయించండి!

ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులు,
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రశ్న: మా పెరటిలో ఒక పనసచెట్టు కలదు. అది సుమారు 10, 12 సంవత్సరముల నుంచి వున్నది. ఏపుగానే యున్నది. ఈ చెట్టు పూతపూసి పిందెలు విస్తారముగా దిగుతున్నవి. కాని పిందెలుమాత్రము పెద్దవి కాకుండానే మాడిపోయి రాలిపోతున్నవి. ఈ సంవత్సరం నాలుగైదు పిందెలవరకు నిలుచునని మా ఆశ ఇంకా పిందెలువేస్తూనే వున్నది. నీరు పోయడంలేదు. ఏమీ ఎరువులు వేయుటలేదు. కావున పిందెలు మాడి రాలిపోకుండా వుండుటకుగాను తమ సలహాను "ఆంధ్రజ్యోతి"లో ప్రచురించ గోర్తాను.

సమాధానం మీరు పనసచెట్లకు అపుడపుడూ నీరు కడుతూవుండాలి. ముఖ్యంగా వేసవికాలంలో విధిగాకట్టాలి. తర్వాత పూతకు వచ్చిన తర్వాత చెట్టుమీద బోర్డు మిశ్రమం పిచికారీ చేయండి!

వంకినేని రాజగోపాల కృష్ణారావు చౌదరి,
ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా.

ప్రశ్న: మీరు ప్రతి వారం ఇతర దేశాలలో నేద్యంచేయు విధానాలను కూడా తెల్పితే బాగావుండునని అనుకొంటున్నాను. ఈ విషయంలో మీ ఉద్దేశ మేమిటో తెలుపగోరుచున్నాను.

సమాధానం పాడిపంటల శీర్షికక్రింద వ్రాసే వ్యాసాలు ప్రశ్నలకిచ్చే సమాధానాలు ఎక్కువగా మా పన్న శాస్త్ర పరిజ్ఞానికి అనుభవాన్ని జోడించి వ్రాయబడుతున్నాయి. పైగా ఈ శీర్షికలను నిర్వహించే వ్యవసాయశాస్త్రనిపుణులు విదేశాలలోని వ్యవసాయం గురించి చదువుకోవడం మాత్రమేగాని, విదేశాలలో పర్యటించి ప్రత్యక్ష అనుభవం సంపాదించలేదు. అందుచేత ప్రస్తుతం అలాంటి చర్యకు పూనుకోదలచకోలేదు. అయినా మనదేశంలోనే జరిగే వ్యవసాయ అభివృద్ధిని గురించి తెలిసికోవలసింది ఎంతో వుంది. ముందు ఇది పూర్తికానివ్వండి!

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్య

—తిరిగి పదవీ స్వీకారానికి కట్జూ నిరాకృతి

భోపాల్ మార్చి 4—

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాసనాథ్ కట్జూ తిరిగి ఆ పదవిని స్వీకరించడానికి విముఖత్వాన్ని ప్రకటించారని శ్రీ యు. ఎన్. దేబర్ నిన్న ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

డాక్టర్ కట్జూ మొన్న రాష్ట్ర శాసన సభకు పోటీచేసి ఓడిపోయిన సంగతి విదితమే.

అసెంబ్లీపార్టీ నాయకుని ఎన్నికపై రాష్ట్ర మంత్రులతోను, కాంగ్రెసు నాయకులతోను చర్చలుజరిపి శ్రీ దేబర్ నిన్న న్యూఢిల్లీ తిరిగి వెళ్లారు.

ముఖ్యమంత్రిగా ఇరముందుకూడా వుండ కూడదన్న విషయంలో డాక్టర్ కట్జూ దృఢ నిశ్చయానికి వచ్చారని శ్రీ దేబర్ అన్నారు.

మూడవ ఎన్నికలలో పూర్తి మెజారిటీ పోగొట్టుకొన్న ప్రస్తుత అధికార పక్షం, ఇప్పుడు పటిష్టమైన నాయకత్వం క్రింద మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది.

కాంగ్రెసు పార్టీకి పూర్తి మెజారిటీ రావడానికి నాలుగు స్థానాలు తక్కువ వచ్చాయి.

అసెంబ్లీలోని ఇతర పక్షాలకు, ఇండిపెండెంట్‌లకు ఎట్టి ఒప్పందాలు లేనందున మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిన బాధ్యత కాంగ్రెసుపైనే పడింది.

ఈ ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్షంగా వచ్చిన జనసంఘం, మిశ్రమ మంత్రివర్గంలో జేరే తలంపు తనకు లేదని ఇదివరకే ప్రకటించింది.

తమ బలాన్ని పెంచుకొన్న పి. ఎస్. పి. గాని, సోషలిస్టుపార్టీగాని మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నించడంలేదు.

సుస్థిర ప్రభుత్వం ఏర్పడడానికి వీలుగా తన బలాన్ని పెంచుకొనడంతోబాటు, డాక్టర్ కట్జూ స్థానంలో నాయకుని ఎన్నుకొనే సమస్య కూడా ప్రభుత్వ పక్షానికి ఇప్పుడు ఏర్పడింది.

కాంగ్రెస్‌తో చేతులు కలపడానికి కొందరు ఇండిపెండెంట్‌లు తమ ఉత్సుకతను కనపరిచినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడగలదన్న ఆశాభావాన్ని శ్రీ దేబర్ వ్యక్తపరిచారు.

ఈ సమస్యపై పరిస్థితులను పరిశీలించడానికి తాను ఇక్కడకు వచ్చానని, ఆశాభావంతోనే తిరిగి ఢిల్లీ వెడుతున్నానని ఆయన విలేకరులతో అన్నారు.

శ్రీ దేబర్ ఎట్టి నిర్దుష్ట ప్రతిపాదనలలోను ఇక్కడకు రాలేదని, మార్చి 7 వ తేదీలోపున నాయకుని ఎన్నికపై ఏదైనా నిర్ణయానికి రావచ్చునేమో అన్న విషయాన్ని పరిశీలించడానికి వచ్చారని రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలవారు పేర్కొన్నారు

డాక్టర్ కట్జూ తిరిగి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించేటట్టు చూడాలని ఆయన అనుయాయులు శ్రీ దేబర్‌కు విజ్ఞప్తిచేశారు.

కాని నాయకుని ఎన్నికలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి స్వేచ్ఛ ఇవ్వాలని మరొక వర్గం సూచించిందట.

ప్రధానినెహ్రూ ప్రభృతులతో శ్రీ నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4—నిన్న ఇక్కడకు వచ్చిన మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిని విడివిడిగా కలుసుకొని చర్చలు జరిపారు.

ఎన్నికల ఫలితాలు, రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక సమస్యలపై వీరు చర్చించారని తెలుస్తున్నది.

తాను ఎన్నికలలో ఓడిపోయినప్పటికి, రాష్ట్రనాయకుని ఎన్నికకు పోటీచేస్తే తనకు మెజారిటీ వస్తుందని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారట.

నిన్నరాత్రి ఇక్కడకు వచ్చిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి జెట్టి కూడా అధిష్టాన వర్గం సభ్యులను కలుసుకొని చర్చలు జరపనున్నారు.

ప్రధాన మంత్రితో పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుని భేటీ

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దర్బారాసింగ్ నిన్న ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొన్నారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి ఆయన ప్రధానమంత్రితో చర్చించినట్టు తెలుస్తున్నది.

జనరల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్, ప్రతిపక్షాల పరిస్థితిపై వీరు చర్చించారట.

పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక మార్చి 6 వ తేదీన జరుగుతుంది.

మూడవ జనరల్ ఎన్నికలలో అస్సాం నుంచి పోటీచేసిన 409 మంది అభ్యర్థులలో 179 మంది తమ ధరావతులను కోల్పోయినట్టు గౌహతి వార్త.

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక

పోటీ తప్పదని తిరుగుబాటువర్గం ప్రకటన

పాట్నా, మార్చి 4— మూడవ జనరల్ ఎన్నికలు పూర్తి కావడంలో బీహార్ లో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు పోటీ ప్రారంభమైంది.

తిరుగుబాటువర్గం నాయకులు శ్రీ కె. బి సాహి, శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హాలు, కాంగ్రెసు అధిష్టాన వర్గంతో చర్చలు జరిపి న్యూఢిల్లీనుంచి నిన్నసాయంత్రం ఇక్కడకు వచ్చారు.

న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, కేంద్ర మంత్రులు శ్రీ సురార్జీదేశాయ్, శ్రీ జగ్‌జీవన్ రామ్‌లతో తాను, శ్రీ సాహీలు విడివిడిగా చర్చలు జరిపామని, బీహార్ కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలకుప్రాతినిధ్యం వహించే మంత్రివర్గం ఏర్పాటుపై కొంత చర్చలు జరిగాయని శ్రీ సిన్హా చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలో పార్టీనాయకత్వానికి పోటీ తప్పదని ఆయన ఉద్ఘాటించారు.

తాము నష్టపడే ప్రాతిపదికపై మంత్రివర్గం ఏర్పాటుకు సమ్మతించమని, అటువంటి పక్షంలో తాము ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరిస్తామని శ్రీ సిన్హా ప్రకటించారు.

సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. యూ నివాసంలో నిన్న రాత్రి ప్రభుత్వపక్ష సభ్యులు రెండున్నర గంటలసేపు సమాలోచనలు జరిపారు.

రాష్ట్రం, పార్టీల శ్రేయస్సు దృష్ట్యా ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద యూ యే కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా కొనసాగాలని సమావేశంలో నిర్ణయించినట్టు శ్రీ ఎల్. ఎన్. యూ సమావేశానంతరం పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, ఉపమంత్రులు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ యూ అధిష్టానవర్గంతో చర్చలు జరిపే నిమిత్తం నేడు ఢిల్లీ వెళ్లారు.

ఆయన వెంట వెళ్ళిన రాష్ట్రమంత్రులు శ్రీయుతులు సత్యేంద్ర నారాయణసిన్హా, వీర్‌చంద్ పటేల్, భోలా పాస్వాన్‌లు సాయంత్రం తిరిగి ఇక్కడకు వచ్చారు.

ఎన్నికలవల్ల ఏర్పడిన ప్రతిపక్షాల సవాలును ఎదుర్కొనడానికి కాంగ్రెస్ వాదులందరూ తమతమ విభేధాలను విస్మరించి సమైక్యంగా వ్యవహరించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి బీహార్ నాయకులకు ఉద్బోధించినట్టు తెలుస్తున్నది

పోటీని నిషేధించాలన్నది కాంగ్రెసు అధిష్టానవర్గం అభిమతం కాదని, కాని సాధ్యమైనంతవరకు పోటీని తొలగించాలని తాము కోరుతున్నట్టు ఆయన చెప్పారట.

ప్రధాని నెహ్రూ కలగజేసుకొంటె తప్ప పోటీ జరిగితీర వచ్చునని ప్రస్తుత పరిస్థితులను బట్టి కనబడుతున్నది.

బీహార్ నాయకులు అధిష్టానవర్గంతో జరిపిన చర్చలను బట్టి ఆ రాష్ట్రంలో పార్టీ నాయకుని ఎన్నికకు పోటీ అనివార్యంగా తోస్తున్నదని ఢిల్లీ వర్గాలు తెలియచేస్తున్నాయి.

అమెరికా సైనిక విమాన రవాణా సర్వీసుకు చెందిన ఆరువిమానాలలో ఈ వారంలో బొంబాయినుంచి కాంగోకు 340 మంది సైనికాధికార్లను, సైనికులను పంపినట్టు బొంబాయివార్త

(4 వ కాలం తరువాయి)

తిరిగి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అభ్యర్థి కావచ్చునని ఆయన ధ్వనించారు.

సెక్రటేరియట్ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ ఒక ప్రకటన చేసింది.

విజయంకోసం కాంగ్రెస్‌పార్టీ అధికార దుర్వినియోగం చేసిందని, డబ్బుతో వోట్లు కొన్నదని, మద్యం కూడా వుపయోగించబడిందని ఈ ప్రకటనలో ఆరోపించారు.

గుంటూరు పశ్చిమగోదావరి, కృష్ణా, మెదక్, ఖమ్మం జిల్లాలలో తమ శాసనసభ్యుల సంఖ్య పెరిగిందని దీనిలో వివరిస్తూ, కరీంనగర్ జిల్లాలో వున్న స్థానాలన్నింటిని కోల్పోయిందని, తూర్పుగోదావరి, వరంగల్లు, నెల్లూరు జిల్లాలలో పార్టీ బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేసే నిర్మాణాత్మక కార్యక్రమాలను కొత్త అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ సమర్థిస్తుందని ఈ ప్రకటనలో వివరించారు.

"ప్రజాస్వామ్యంలో మా విశ్వాసం సడలలేదు"

ఎన్నికల ఫలితాలపై శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4— జనరల్ ఎన్నికల ఫలితాలవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తమ విశ్వాసం సడలలేదని, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

ఇందువల్ల తమ విధానంలో మార్పు రాదని కూడా ఆయన "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

శ్రీ రాజశేఖరరెడ్డి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తమ పార్టీ బలం పెరిగినట్టు స్పష్టమౌతున్నదని అన్నారు. అసెంబ్లీలో తమపార్టీ సంఖ్యాబలం 35 నుంచి 51 కి పెరిగిందని ఆయన అన్నారు.

కొత్తగా ఎన్నికైన 51 మంది ఇండిపెండెంట్లలో కమ్యూనిస్టుపార్టి బలపరచిన వారు ఎందరని ప్రశ్నించగా, 23 మంది అనిఆయన ప్రత్యుత్తరం మిచ్చారు.

వీరిలో కమ్యూనిస్టు పార్టీతో పాటు ఎప్పుడూ వోటు చేసేవారు ఎందరు వుంటారని ప్రశ్నించగా, పది, పన్నెండు మంది వుంటారని ఆయన ప్రత్యుత్తర మిచ్చారు.

ఈ ఎన్నికలలో కలదని తలంపుగా కొన్ని స్థానాలలో తమ అభ్యర్థులు ఓటమి పొందగా అనుకొనకుండా కొన్ని సీట్లు వచ్చినవని ఆయన వివరించారు.

తలపని తలంపుగా కోల్పోయిన స్థానాలలో మెదక్, నర్సాపురం, ఖమ్మం లోకసభ సీట్లను ఆయన పేర్కొన్నారు.

విజయవాడ ఉపఎన్నిక

శ్రీ కాళేశ్వరరావు మృతి ఫలితంగా ఉపఎన్నిక జరుగనున్న విజయవాడ దక్షిణ నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి అభ్యర్థిని నిలబెడుతుందా? అని ప్రశ్నించగా కాదని ఆయన సమాధాన మిచ్చారు.

(మిగతా 3 వ కాలంలో)



"అపర కౌశికుడు"

ఎంత కోపంగా చూచినా, కొమ్మపై కొంగ రాలి పడనేలేదు

డాక్టర్ రామకృష్ణ సలహాలు

(3 వ పేజి తరువాయి)

గుణం కనిపించలేదు. కావున తగిన మందును తెలిపి, మా పశువు రోగనివారణ చేయవలసినదిగా కోరుతున్నాను.

సమాధానం శనగలు పచ్చివి శోలెడు, మెంతులు గిద్దెడు, జీలకర్ర ఒక తులం ఉప్పు శోలెడు కలిపి రుబ్బి ఉదయాన కుడితిలో పోయండి సాయంకాలమున తెలిపిండి పావు వీశె, మూడుశేర్లు మజ్జిగకలిపినానవేసి పెట్టండి. ఇట్లా పక్షం రోజులుచేసి జాబు రాయండి.

కె. వెంకటరత్నం,
విశ్వేశ్వరాయపురం, తూర్పుగోదావరిజిల్లా.

ప్రశ్న మాకు సంవత్సరం వయస్సుగల కోడెదూడ వున్నది. దూడమంచి సొంపైనది. తల్లి ఆవు మాత్రం దాగా చిక్కిపోయివున్నది. దూడ ఇంకా ఒకపూట పాలుత్రాగుతున్నది. తల్లిదగ్గర పాలు బాగా తక్కువ వుండవచ్చునని మేము ఊహిస్తున్నాము. మేము పాలు మాత్రం పితకడంలేదు. కోడెదూడకు చోడిపిండి, ఉలవపిండి కలిపి నారింజకాయంత పరిమాణం మధ్యాహ్నం పెడుతున్నాము. తవుడు, చిట్టు, ఉలవ నీళ్ళతో కలిపి రెండు పూటలా రెండుశేర్లు పెడుతున్నాము. పచ్చిక కూడా వేస్తున్నాం. మేత చురుగుగా మేయదు. పట్టిగడ్డి బాగానే తింటుంది. పేడకూడా గట్టిగానే వేస్తుంది. మొదట నాలుగు నెలలవరకు దూడ బాగానే వుండేది. ఇప్పుడు మేము ఎన్నివిధాల ఎంతమేత పెట్టినా బాగా చిక్కిపోయి, నీరసంగా వుంటుంది.

కోడెదూడ దాగా మేత తిని బలిసి వుండ దానికి మీ సలహా కొరకు ఎదురు చూస్తున్నాను.

సమాధానం. అల్లం కొమ్ములు నాలుగు, నీరుల్లిపాయలు రెండు, కొంచెం తాటి బెల్లము, వేయించిన ఉలవపిండి తగినంత కలిపిదంచి రోజు పెట్టండి. ఇట్లా పదిరోజులు చేసి చూడండి.

కోగంటి దుర్గామల్లి కార్జునరావు,
పామర్రు.

మా గేదె సుమారు రెండు మాసముల క్రిందట ఈనింది. ఆ గేదె పెరుగు పెరుగుగా ఉండడంలేదు. పాలవలె వల్చగావుంటున్నది. సరిగా తోడుకోకుండా వుండడానికి కారణమేమిటి? జవాబును తెలుపగోరుతున్నాను.

సమాధానం. మీరు ఆహార పానీయములు ఏ విధంగా ఇస్తున్నారో తెలియపరచండి. ఉష్ణవాతంవలనకూడా కావచ్చు. మీరు పశువున కిచ్చిన ఆహారపానీయముల విషయమై తెలిపిన తగిన సలహాయివ్వగలము.

వల్లభనేని వెంటకరత్నం,
జంగారెడ్డిగూడెం.

ప్రశ్న. మా గేదెలకు మీరు చెప్పిన సలహా ప్రకారం ఒకపూట శనగపిండి, మెంతిపిండి, ఉప్పు, తెలగపిండి, రెండవ పూటలో శనగలు, మెంతులు, ఉప్పు, పెసలు రుబ్బి పోస్తున్నాము. పాలు బాగానే ఇస్తున్నవి. ఒక గేదె మాత్రం పాడుతున్నది. వాసనలేదు. నీరులాగ పేడ వేస్తున్నది. మేత తినడంలేదు. పడితి తాగడంలేదు. పాలు తగ్గినవి. కొబ్బరి తెలగపిండి గొట్టం ద్వారా పెట్టుతున్నాము. దీనికి మందు తెలియపర్చగోరుచున్నాను

సమాధానం పాడుడు కట్టుటకు తమలపాకులు నాలుగు, కాచు ఒక తులం, దానిమ్మ చిగుళ్లు శోలెడు, పెరుగు శోలెడు, కలిపి దంచి, పాడుపడకట్టు పరిపరి రోజూ పెట్టండి. పాడుడు కట్టగానే "ఆంధ్రజ్యోతి" ఆఫీసునకు రాస్తే క్షీరోత్పత్తికై సలహా చెబుతాను.

మద్దాల ఈశ్వరరావు.
ఏలూరు.

ప్రశ్న. నాకు ఒక గేదె దూడ ఉన్నది. అది బాగా నీరసముగా, చిక్కిపోయి, బలహీనముగా ఉన్నది మేతసరిగా లినందేదు దూడ పారుతున్నది ఇట్లు ఉండి కొన్ని దినములకు ఒక విధమైన సన్న ని తెల్లని పురుగు ఒక జానెడు పొడవుగల పాములు దూడకు పడుతున్నవి. అందువలన దూడ చచ్చు నొప్పిరో దాధ పడుతున్నది.

ఆ పాములు చనిపోవుటకు ఏ విధమైన మందులు వాడవలెనో, దూడ బలముగా వుండుటకు ఏమందులు వాడవలెనో మీసలహా కొరకు ఎదురు చూస్తున్నాను.

సమాధానము. గాడిద గడపాకు పసరు అరగిద్ద, చింతపండు పులుసు రెండు గిద్దలు వేపాకు పసరు పావు గిద్ద, ఆముదము పావు గిద్ద కలిపి రోజూ ఉదయాన త్రాగించండి. ఇట్లా మూడు రోజులు చేయండి.

బొర్ల కొండలరావు,
నడుపూడి, తూర్పు గోదావరి జిల్లా.

ప్రశ్న మా గవిడిగేదెకు తొలుసూరు ఈతనుంచి తాటికాయంత మాంసము ముద్దలాగ వస్తున్నది. దీన్ని ఇక్కడ రైతులు మాయ, పీసరు, అని అంటున్నారు ఇది ఒక నెలకు యీనుతుంది అనిగా ప్రతిరోజు వస్తున్నది ఈనిన తరువాత రెండు రోజులు ఉండి పోతున్నది. ఇది ఇప్పటికి నాల్గు ఈతలు యీనినది. పోయిన ఈత దూడ అయిదు నిమిషములు బ్రతికి చనిపోయినది. ఈనేముందు వంక సన్నాలు గడ్డి వేసినాము. దీనివలనే దూడకు వాతమురమ్మి చనిపోయినదని ఇక్కడ రైతులు చెప్పుచున్నారు. పాలు కూడా అసలు ఇవ్వలేదు. పొదుగు కూడా ఎండిపోయినది. ఈ యీతకుకూడా తాటికాయంత మాంసము ముద్దలాటిది పచ్చినది. మాయ రాకుండా సలహా చెప్పండి.

సమాధానం రోజు ఉదయాన పంచదార రెండు సోలలు, మధ్యాహ్నమున రెండు శోలలు, సాయంకాలం రెండు సోరలు తినిపించి మెయ్యి కనపడినపుడు మెయ్యికి మిరియాలపొడి అద్దండి.

యద్దనపూడి సూర్యప్రకాశరావు,
యద్దనపూడి (కృష్ణాజిల్లా.)

ప్రశ్న. మా గేదే జనవరి ఒకటవ తారీఖున ఈనినది. ఈనిన నిమ్మట వారము వరకు దూడను దగ్గరకు రానిస్తలేదు. తరువాత రానిచ్చినది అంతవరకు దూడకు పోత పాలు పోసినాము. 10 వ తారీఖు నుంచి దూడ నోటినుంచి తెరిపిలేకుండా కొంగ కార్చినది. పాలు త్రాగలేదు నోరంతయు నంజు పొక్కు మాదిరిగా పొక్కులు లేచినవి. క్రింది పెదిమ అంతా వుండైపోయినది. పంటిమీద కూడ పొక్కులు లేచినవి. మంత్ర పొక్కులనే ఉద్దేశ్యముతో మంత్రము వేయుస్తున్నాము. దీనివలన దూడ చాల బాధపడుతున్నది. కాని సరిలయిన మందు తెల్పెదరని ప్రార్థిస్తున్నాను.

సమాధానం నోటిపుండ్లకు పటికపొడి వెన్నపూస కలిపిరాయండి. పై పొక్కులకు వెన్నపూస, పసుపు, వేపాకు పసరు కలిపి రాయండి లోపలికి అల్లపుపసరు బొన్నుమంచి గంధము ఒక తులము కలిపి ఇవ్వండి. ఇట్లా వారంరోజులు చేయండి

పింగళి వెంకటరత్నం,
కవుతరం (కృష్ణాజిల్లా)

మా కొక మంచి గేదె రెండవ యీతది కందు అది యీని రెండు మాసములయింది ఈనిన 10 రోజులు ఉదయం, సాయంత్రం పాలు పితకనిచ్చేది తర్వాతి దూడను పాలు త్రాగనివ్వకుండా వుండడం తప్పుడు, పాలు యిప్పుడు ఒకటిరెండుసార్లు దూడను పూడరిస్తే ఒక్కొక్కపూట పాలు ఇస్తుంది మే పూట యిస్తుందో మే పూట యివ్వదో తెలియదు

కుడిలి (తపుదిది) చాలా త్రాగుతుంది. మేత బాగా మేస్తుంది. ఏమి పెట్టినా బాగా లింటుంది. పేడ గట్టిగా చాగా వేస్తుంది జబ్బు మేమీ మాకు కనపడుటలేదు పాలు యిచ్చినపూట 1½ శేర్లు యిస్తుంది దీనికి కారణం, మందు వ్రాయవలెనని ప్రార్థన

సమాధానం గోధుమలను గిద్దెడు తీసుకొని వేయించి రెండుశేర్ల పరిమాణంలో కాచిన గోధుమజావ, పేరినెయ్యి గిద్దెడు, ఉప్పు అరసోరు కలిపి ఇవ్వండి. సాయంకాలాన శనగలు పచ్చివి శోలెడు మెంతులు గుప్పెడు, తెలిపిండి పావుపీశె, మజ్జిగ రెండుశేర్లు కలిపి నానవేసి రుబ్బి తినిపించండి. ఇట్లా 10 రోజులు చేయండి.

జోజిరెడ్డి, అలవాలపాటిగడ్డ,
మహబూబ్‌నగర్ జిల్లా.

ప్రశ్న. మా పద్ద ఒకఎద్దుకు ఆరు నెలల నుంచి మెడనరము పడి మెడ ఎన్ని చికిత్సలు చేసినా బాగుకావడంలేదు. మెడమీద ఒక గుండ్రటి అకారముగల రణిత ఏర్పడినది. దానిని కోసినాము నీరుకారిపోయినది. కాని రంధ్రము పూడిపోవుటలేదు. చీము ప్రతి దినమున కారుచున్నది దుర్వాసన కొట్టుతున్నది. కాబట్టిచికిత్సతెలుపగోరుతున్నాము.

సమాధానము వెన్నపూస గంగసిందూరము, విధిదిపండు పొడి సమానభాగాలుగా కలిపి రాయండి. ఇట్లా 10 రోజులు చేసి మరల జాబురాయండి.

తాత సీతారామస్వామి,
చీరాల.

ప్రశ్న మా గేదె అయిదవ మాసము చూడి నాటినుంచి పాడుతున్నది. ఈని 15 రోజులైనది. ఆ పాడుట అలాగే వున్నది. నిరిపేటాపు ఎల్లకాలము దొరకనందున ఎండుగడ్డి వేస్తున్నాము బాగా మేయదు ఎచ్చిగడ్డి అన్ని రకములు తినుచు బలహీనముగా యున్నది. పాలు ఇది పరలో రెండు శేర్లు ఇచ్చేది. ఇప్పుడు రెండు గిద్దలు ఇస్తున్నది. గేదె [illegible] ఎనిమిది ఈత లుంటుంది. వారము చేయకుండా కుడితిలో కలిపే మందు ఏదైన ఉన్నఎడల తెలియ పర్చగోర్తాను.

సమాధానం పండదార రెండు గిద్దెలు, శనగపిండి రెండు గిద్దెలు, తెలిపిండి పావు పీశె, మెంతులు గిద్దెడు, వాము రెండు తులములు కలిపి నానవేసి రుబ్బి కుడితిలో రోజూ ఉదయాన, ఇదే పరిమాణం సాయంకాలమున పెట్టండి. ఇట్లా పదిరోజులుచేసి మరల జాబు రాయండి.

బొజ్జా కోటేశ్వరరావు,
రాజమండ్రి

1. ప్రశ్న మా ఆవు ఈని నెల 15 రోజులు అయినది. పాలు సరిగా చేపడం లేదు దూడను రెండు మూడు పరాయడులు పాలు చేపుటకు పడలి, పాలు తీయవలసి వస్తున్నది. ఎనుక ఒక చేపుకే పాలు వచ్చేటందుకు మీ సలహా ఏమిటి?

2. ప్రశ్న. ఆవే ఆవు 20 రోజుల క్రిందట నాలుగు రొమ్ములనించి పొక్కులు వేసినవి. పగుళ్ళు తీసినవి. పొక్కులు ఎర్రబడి తగ్గినవి పగుళ్ళు తగ్గలేదు. పాలు తగ్గినవి. పాలు సరిగా ఇచ్చుటకు మీ సలహా తెలపండి.

1 సమాధానం గోధుమలను గిద్దెడు వేయించి, జావ కాచిన, అది మూడు శేర్లు, పేరినెయ్యి గిద్దెడు కలిపి ఉదయాన త్రాగించండి.

సాయంకాలమున తెలిపిండి పావు వీశె, కొబ్బరిపిండి పావు వీశె, పచ్చి శనగలు శోలెడు, మెంతులు గుప్పెడు నానవేసి రుబ్బి పెట్టండి ఇట్లా 10 రోజులు చేసి చూడండి.

2 సమాధానం పగుళ్ళకు వెన్నపూస, దొండాకు పసరు కలిపి రాసి పగుళ్ళు తగ్గగానే జాబు రాస్తే క్షీరోత్పత్తికి మార్గము చెపుతాను.

చిత్రాడ యరకయ్య ఆచారి,
పాత బెక్కలి (శ్రీకాకుళంజిల్లా)

ప్రశ్న. మా దున్నపోతు రంటికి కర్ర దెబ్బ తగిలి నెల పదిహేనురోజులు దా

ఆంధ్రజ్యోతి

పొడిపంటలు

మేలురకం విత్తనాల సృష్టి

పరిణామవాద సిద్ధాంతం ప్రకారం మానవులు కోతుల వారసులని చెప్పబడుతున్నది. అలాగే నేడు పండించే అనేక రకాలపంటలు ఆదినుంచి ఈ భూమిమీద పండేవి కావని, మానవుని అవసరం నిమిత్తం కొన్ని వేల ఏండ్ల తర్వాతనే పంటలు పండించడం నేర్చుకొన్నాడని మనకు తెలియవస్తున్నది. తొలుదొల్త అసలు ఏకకణ జీవాలే ఈ విశ్వమంతా వ్యాపించి వుండేవని, యుగాలు గడిచిన కొలదీ, అనేక పరిణామాలకు గురి అవుతూ నేటి పెద్దపెద్ద వృక్ష సంతతి సృష్టికి దారితీశాయని పరిణామవాద సిద్ధాంతం తెలుపుతున్నది.

అసలు మనం పండించే రకరకాల పైరు మొక్కలు, వాటి గింజలు-రూపంలోగాని ఆకారంలోగాని, పరిమాణంలోగాని ఇప్పుడున్న మాదిరిగా కొన్ని వందల ఏండ్ల క్రిందటవుండేవికావు. పాతవాటి స్థానంలో ఎంతో పరిణామం చెందిన కొత్త రకాలు ప్రాకృతికంగా సృష్టించబడుతాయి. అలాగే మానవుని అవసరాలకను గుణంగా, రకరకాలపైరు మొక్కలను-సంకరపరిచి- అత్యుత్తమ గుణాలు గల రకాలను సృష్టిస్తూ,వ్యవసాయ శాస్త్ర నిపుణులు ఎంతో విప్లవం తీసుకొచ్చారు.

వీరి విషయమే చర్చిద్దాం! పూర్వకాలపు వరి మొక్కలు అడవిమొక్కలుగావుండేవట! ఈవిత్తనాలు ఎర్రగా, బొద్దుగా చిన్నవిగా వుండేవి. గింజకువిధిగా నల్లటి మచ్చలువుండేది. ఆడవి మనిషికి, మనకూ ఎంతతేడా వుండేదో ఈ అడవి రకపు ధాన్యానికి, నేడు మనం పండించే వరి రకాల ధాన్యానికి అంత తేడా వుంది. అడవి వరి రకాల విత్తనాలు ముల్లు వుండడాన్ని బట్టి నీళ్ళ మీద కొట్టుకొనిపోయి ఎక్కడ దిబ్బ తగిలితే అక్కడ మొలకెత్తెవి. కాని ఈతేరోజున అలాంటిరకాలు మనం వెతికి పట్టుకుందామన్నా దొరకడం కష్టం. మనం ఈ రోజున మన అభిరుచి కనుగుణంగా అతి సన్నగా వుండి, నెలువాసనతో కూడిన బాసుమతిలాంటి ధాన్యాన్ని సృష్టించి పండించ కలుగుతున్నాము. అలాగే చవుడు భూములలోను, బాడవ భూములలోను, నీటిలోను పెరిగి పంట నిచ్చే వరి రకాలను సృష్టించ కలుగుతున్నాం.

చెరకు రకాలు

చెఱకు విషయంలో కూడా ఇలాంటి కృషే జరిగింది. తొలుదొల్త అడవిలో పెరిగే "సఖారమ్ స్వాంటేనియం" అని పిలువబడేఅడవిచెరకులేక "రాపణాసురదర్భ" అనే మొక్కను తీసుకొని, అందుండి తియ్యగాన్నుండే చెరకును సృష్టించారు. అడవి చెరకులో తీపిలేదు. సంకర పద్ధతుల నవలంబించి నేడు ఉత్తమోత్తమమైన తియ్యటి చెరకు రకాలను మన శాస్త్రజ్ఞులు సృష్టించి రైతులకెంతో లాభం చేకూర్చారు.

మొక్కజొన్న కూడా యింతే. అడవి మొక్కజొన్న గింజలోపల అంతగా పిండి పదార్థం ఉండేది కాదు. ఈ రోజున మంచి లావుపాటి గింజలుగల మంచి మొక్కజొన్న రకాలను కృషినం సృష్టించుకో గలిగాము.

అడవి అరటిపండులో నల్లటి గింజలు కుంపుడు గింజలంత సైజులో వుండేవి. అలాంటి అడవి అరటినుంచి సంకర పద్ధతుల ద్వారా గింజలులేని, కమ్మటిపండగల అరటి పండను సృష్టియకోగలిగాము. అలాగే విత్తనాలు, గింజలు లేని జామ, ద్రాక్ష, ఆపిల్ ఆదిగాగల పండను సృష్టించడంలో కూడా శాస్త్రజ్ఞులు ఉత్తీర్ణులయ్యారు.

జపాను దేశంలో విత్తనాలులేని నారింజ, బత్తాయి ఫలాలను సృష్టించి, మురబ్బాలుగా చేసి, డబ్బాలలో నిలవచేసి, ఇతర దేశాలకెగుమతిచేసి నేడు ఎంతో డబ్బు సంపాదించుకుంటున్నారు.

ఈ రోజున మన రైతులు అనేక రకాల మేలైన వరి వంగడాలు రాగి, జొన్న, మొదలగు పైరుల వంగడాలు పైరు చేస్తున్నారు. వరి సంగతి విచారించినపుడు, అనేక పరిశోధనా కేంద్రాలనుంచి అనేకమైన వరి వంగడాలను వ్యవసాయ శాస్త్రజ్ఞులు సృష్టించ కలిగారు. సామర్లకోట 13, సామర్లకోట 19, మారుపేరు 3, మారుపేరు 19, పూళ్ళ 1, అనే పేర్లతో పిలువబడే వరి వంగడాలనేకం సృష్టించబడ్డాయి. ఇలాగే జొన్న విత్తనాల విషయంలోను, మొక్కజొన్న విషయంలోను, రాగి, కొర్ర, ప్రత్తి, చెరకు—ఒకటేమిటి దాదాపు ప్రతి పైరులోనూ ఎన్నిక చేసిన మేలు రకాలను మన రైతులు పండిస్తున్నారు. ఆ విధంగా వారు ఎక్కువ దిగుబడులు సాధిస్తున్నారు. ఇరువదేండ్ల క్రిందట ఇలాంటి మేలు రకాలను పండించే రైతులు చాల ఎక్కువ మంది వుండేవారు. కాని నేడు ఉత్తమ రకాలను పండించకుండా వుండే రైతులు చాల తక్కువనే చెప్పాలి.

మేలు వంగడాలు ఎలా సృష్టిస్తారు?

మేలురకపు విత్తనాన్ని సృష్టించాలంటే అంత తేలికైన పనికాదు. అసలు మేలు రకపు విత్తనాలను సాధారణంగా నాలుగు పద్ధతులద్వారా సృష్టించ కలుగుతున్నారు.

1. మామూలుగా పండించే దేశవాళీ రకం పైరునందు కన్నుకు నదరుగావుండే పెద్దపెద్ద కంకులను ఏరి తీసి, ఆ విత్తనాలను, చల్లి మరుసంవత్సరం ఆ పైరు నుంచి మరల పెద్దపెద్ద కంకులనేరి ఆ విత్తనాలను చల్లి మరల మంచి కంకుల నేరి, ఆ విత్తనాలను చల్లుతూ పంటలు పండించడం ఒక పూర్వక అయితే ఈ రోజులలో ఈ పద్ధతిని యిపుడంతగా అవలంబించుటలేదు. ఈ విత్తనాల గుణగణాలు ముఖ్యంగా ఎన్నుకొనే కంకులను బట్టి వుంటుంది కాబట్టి, నిసర్గమైన మంచి కంకులనే ఎన్నుకోవలసివుంటుంది. మామూలుగా జొన్న, మొక్కజొన్న మొదలగు వాటి విత్తనాలను సేకరించడానికిగాను మన రైతులు పొలం మంతా కలియ దిరిగి మంచి మంచి కంకులనే ఎన్నుకొనే ఆచారం కలదు. ఈ పద్ధతి ద్వారా అంత అత్యుత్తమమైన రకాన్ని సృష్టించడాని కెక్కువ అవకాశంలేదు.

రెండవ పద్ధతి :

మామూలుగా పరుసలలో విత్తిన పైరు మొక్కలనుంచి, మంచి మంచి కంకులు నెన్నుకోవాలి. ఒక్కొక్క కంకినుంచి, తీసిన గింజలను వేరుగా వుంచాలి. ఏ కంకి కా కంకి నుంచి వచ్చిన గింజలను ప్రత్యేకమైన పరుసలలో విత్తాలి. ఆ విధంగా పరుసలలో విత్తిన పైరు మొక్కల కంకులను ఏ పరుస కా పరుసన చూప్పున కోసి వాటి బరువు పగైరా వేరుగా తీసి, ఏ పరుసలు ఎక్కువ దిగుబడి నిచ్చాయో, ఆ పరుసలోని విత్తనాలను మరల పరుసలలో విడి విడిగా విత్తవలసి వుంటుంది ఈ విధంగా అయిదారు సంవత్సరాల మేర కృషి చేయగా మేలురకపు విత్తనాన్ని సృష్టించడాని కవకాశం వున్నది.

మూడవ పద్ధతి :

రెండురకాల కంకులకు కృత్రిమ పద్ధతిని సంధాన మేర్పరచి, ఆ వచ్చిన సంతతిలోని మరి రెండు కంకుల నెన్నుకొని వాటికి సంధాన మేర్పరుస్తూ చల్లి, తండ్రి కందుల రంటె ఆ సంతతి కందులు ఎక్కువ దిగుబడి నిచ్చే విధంగా కొన్ని సంవత్సరాలపాటు చేసి చివరకు మేలురకపు విత్తనాలను ఉత్పత్తి చేయడం మూడవ పద్ధతి.

అంటే అసలు సంధాన మేర్పరచడానికి రెండు రకాల నెన్నుకొన్నపుడు, ఆ రెండు రకాలలోని మంచిగుణాలు మాత్రమే, వాటి సంతతికి వచ్చేటట్టు చేయవలని వుంటుంది. వాటిలోనున్న చెడుగుణాలలో ఏ ఒక్కటీ సంతతికి రాకుండా చేయుటకు ఎన్నో సంవత్సరాలు వీటిమధ్య కృత్రిమ సంధాన మేర్పరచవలసి వున్నది. ఉదాహరణకు బి. ఎ. యమ్. 2 (బ్రహ్మపురం) అనేరకం ఎలా సృష్టించబడిందో తెలుసుకుంటే మనకి విషయం బోధపడుతుంది. బి. ఎ. యమ్. 1 అనే వరి రకం. బియ్యం చాలా ఎరుపు, మొద్దు గింజలు. అంతా జిలుమ లేక బుడమ ధాన్యంలాగా వుంటాయి. చాల తక్కువగా పండుతుంది. ఇవి చెడుగుణాలు. అయితే

(మిగతా 6 వ కాలంలో)

ఫలించిన సలహా

డాక్టర్ చలంగారికి

మీరు చెప్పిన సలహాప్రకారం మా దొడ్డిలో వున్న పంపరపనస చెట్టుకు నీరు బాగా ఎండబెట్టినాను. నిరాశచెందిన నాకు మీ సలహా బాగా పనిచేసినది. ఇప్పుడు పంపరపనస చెట్టు బాగా పూత పట్టింది. మీకు నా హృదయపూర్వక అభినందనములు అందజేయుచున్నాను.

ఈతకోట హనుమంతరావు,
అబ్బరం, (పశ్చిమగోదావరి).



మధురమైన "అనాబిషాహి" ద్రాక్షపండ్ల గుత్తులు

పశువైద్యం

"అభినవ సహదేవ"
స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు
చౌదరి

కొండ ప్రాంతాలలో పెరుగుతున్న ఈశ్వరిచెట్టునకు, మన ఆంధ్ర ప్రాంతమున పెరుగుతున్న ఈశ్వరిచెట్టునకు భేదం కనబడుతున్నది. మన దేశంలో ఈశ్వరిచెట్టు అంతా మూలికలలో కనబడుతున్నది. నల్ల ఈశ్వరి, తెల్ల ఈశ్వరిచెట్టును నేను నాచే స్థాపించబడిన తెనాలి ఆయుర్వేద పశువైద్య కళాశాలలో పెంచుతున్నాను. ఈశ్వరి ఆకులు పాము ఆకారం కలిగి వుంటాయి. నేను కొండ ప్రాంతాలకు మూలికా పరిశోధనకుపోయినపుడు, అచట ఈశ్వరికిని, మన పెరటిలో పెరిగే ఈశ్వరికిని చాలా భేదము కన్పించినది. దీని సర్వాంగాలుకూడా చేదుగా, కారపు రుచిగావుంటాయి. వేడి చేస్తుంది. ఇది పాము విషమునకు పెట్టినదిపేరు. ఈ చెట్టువున్న పాములురావు. కావున ప్రతి రైతు తన పెరటిలో పెంచుకొనడం అవసరం. ఈ వేరు రసమును బ్యర మదికముగావున్న పశువులకు యిస్తే తగ్గుతుంది.

* * *

దూడ పుట్టగానే కొంతసేపు ఆగి, తల్లి పొదుగు దగ్గరకు తీసుకొనిపోయి పాలు కుడుపుట నేర్పాలి. ఇలా చేయకపోతే రేగలు చెడిపోవడమే కాకుండా, ఆపశువులు ఇదివరకు ఇచ్చే పాలుకూడా తగ్గిపోతాయి పశువు ఈనిన తరువాత ఐదు ఆరు రోజులు దూడను సమృద్ధిగా పాలను కుడువనీయవలెను. దూడల ప్రేగులలో కల్మషమును కొట్టివేసే గుణం ముర్రుపాలలో ఉంది, ఇంకా లేగ ఎదగడానికి కావలసిన బలవర్ధక పదార్థాలు ఈ ముర్రు పాలలో వుంటాయి. కావున లేగలకు పాలు కుడుచుట నేర్పవలెను.

మొదటినెల దాటిన తరువాత పచ్చిగడ్డి, గోగాకును మేపుతూ వయస్సునుబట్టి వాటిని వేరువరస్తూ ప్రత్యేకమైన కొట్టములలో కట్టివేయవలెను. లేగదూడలను గంతులు వేయిస్తూ పరుగెత్త నివ్వవలెను. ఇలా లేగ దూడలు పరుగెత్తుట వలన వాటికి మంచి శరీర పరిశ్రమ కలుగుతుంది.

ఆరు చూనపులనుంచి దూడలకు మంచి సారం గల పచ్చిగడ్డి, జనుము, జొన్న, చొప్ప జొన్న, ఎండుగడ్డి మొదలైనవి మేపుతూ వుండాలి. దూడలకు ఆహార విషయంలోవేళ ప్రకారం నియమంగా పెట్టవలెను. మితిమీరిన మేతను పెట్టరాదు. దూడపెరుగు

ఫలించిన వైద్యం

డాక్టర్ రామకృష్ణగారికి,

నా ఎద్దునకు కీళ్ళవాతంచేసి కీళ్ళు పట్టుకొని పోగా, మీ సలహా ప్రకారం చేశాను. మీరు చెప్పిన మూలికా వైద్యంవల్ల కీళ్ళవాతం తగ్గిపోయినది. మీకు నా ధన్యవాదాలు.

పోపూరి దొరయ్యనాయుడు,
అమలాపురం.

* * *

నా ఎద్దునకు పారుడు బఱ్ఱు పచ్చినప్పుడు ఆస్పత్రి మందులెన్నివాడినా తగ్గలేదు. నా మిత్రునిపద్దవున్న "ఆంధ్రజ్యోతి"ని చూసి, దానిమ్మ ఇగురు, పెరుగు, తుమ్మజిగురు బాగా నలగకొట్టి ముద్దచేసి, నేరు వేప చెక్క కషాయంతో కలిపి పెట్టగా పారుడు కట్టింది. మీకు నా కృతజ్ఞత.

కొనిమెళ్ళ రామయ్య,
తుమ్మలపల్లి.

* * *

నాపద్దగల ఒక ఒంగోలు జాతి గిత్త రాత్రిళ్ళు కట్టుకొయ్యకు, గోడలకు కొట్టుకొనడంచూసి రేజీకటి అని నిర్ధారణ చేశాను. తణుకు తాలూకా, పెరవలి నివాసి శ్రీ ఎ. గోపాలరావుగారి ప్రశ్నకు ఇదివరలో మీరు "ఆంధ్రజ్యోతి"లో ఇచ్చిన సలహా మేరకు నేనుకూడా వది రోజులపాటు చేయగా, నా ఎద్దుకు రేజీకటి లగ్గి, చూపు బాగుపడింది మీ సలహాలు చక్కగా పనిచేస్తున్నందుకు నా అభినందనలు

గుదిబండ నాగిరెడ్డి,
ఎర్రంరెడ్డివారిపల్లి (గుంటూరుజిల్లా.)

తున్నకొలది ఆహారం హెచ్చించి పెడితే దూడమంచి దుక్కి పెద్దుగానో మంచి పాడి పశువుగానో తయారవుతుంది. దూడలను సరిగ్గా మేపకపోతే అవి చూచుటకుఅసహ్యంగాను, అనారోగ్యంగాను, ఎముకలు కనపడుతూ చాల విచారకరంగా వుంటాయి. పశువులకు మేత వున్నట్టుండి ఒకేసారి హెచ్చించక క్రమేపి హెచ్చించాలి.

కొన్ని విషపు పురుగుల వలన దూడలు నాశన మవుతాయి. దూడ పుట్టగానే వాటి బొడ్డు నాళం ద్వారా ఈ విషపురుగులు ప్రవేశిస్తాయి. దూడ పుట్టగానే, బొడ్డు నాళమును దారంతో బిగించి కట్టి, ఆ కట్టుటకు క్రిందుగా రెండు అంగుళాల ఎడముంచి కత్తిరించి, పసుపు, వేప నూనె మొదలైన క్రిమి సంహారక ఔషధములను రాయవలెను. నేను నా పశు వైద్యశాలలోని దూడలకు ఈ విధంగానే చేస్తాను.

దూడలకు వారానికొకసారి ఇంగువ అరతులం, అల్లపు రసం ఉగ్గిన్నెడు, నాలుగు ఉగ్గిన్నెలు చింతపండు పులుసు కలిపి ఇస్తుంటే ఆటిక్ర రోగాలు వీటికి సోకవు.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకుల పంపిన ప్రశ్నలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ల రామకృష్ణ ఈ క్రింది సమాధానాలు పంపించారు :

ఎస్. వెంకటరెడ్డి,
తొస్సిపూడి, తూర్పుగోదావరిజిల్లా.

ప్రశ్న : మా బొబ్బిలి పెయ్య ఒకదాని వయస్సు ఆరు సంవత్సరాలు. ఇంతవరకు అది చూడికారుకి రాలేదు. దాన్ని పశువుల ఆసుపత్రికి తోలినాము. వారు ఇంజక్షన్లు చేసినారు. కాని, ప్రయోజనం లేకపోయినది. ఈ మధ్య నొకటి రెండు సార్లు పొట్లుకారుకి వచ్చినది. కాని చూడు నిల్చుటలేదు. ఏమి చేయవలెనో వెంటనే తెలుపగోర్తాను.

సమాధానం : పశువు ఎదకు రాగానే విత్తనపుపోతువేసాటించి రోజూ ఉదయాన పంచదార శోలెడు, బూరుగుచెక్క రసం శోలెడు కలిపి ఇవ్వండి. ఇట్లా పక్షం రోజులు చేసి అవసరమైతే తిరిగి జాబు వ్రాయండి.

పుల్లగూర అబ్రహాం,
తిమ్మాపురం.

ప్రశ్న: నా గుర్రమునకు నాలుగు కాళ్ళు వాతముచేత పట్లుపట్టి నడవలేక పోతున్నది. వెనుకకు సర్దుకొనదోయి పడిపోతున్నది. మేత, నీళ్ళు బాగానే తిని త్రాగుతున్నది. ఎన్ని మందులు వేసినా బాగుపడడంలేదు. రమారమి ఏ మందు వాడమంటారో సెలవివ్వ ప్రార్థిస్తున్నాను.

సమాధానం : ఇంగువ ఒక తులం అల్లపురసం ఔన్సు, వాము వాటర్ పాను కలిపి ఉదయాన త్రాగించి, కాళ్ళకు హారతి కర్పూరం, కొబ్బరినూనె కలిపి రుద్ది వేడి నీటి కాపులు తీయండి. ఇలా 10 రోజులు చేసి మరల అవసరమైతే జాబు వ్రాయండి.

కె. వి. ఎస్. ఎ. శ్రీరామ చంద్రమూర్తి,
ఏలూరు.

ప్రశ్న : మా పాడిగేదె యీనా రెండు నెలలైనది. పాలుకున్నది. ఎన్నిమందులు వేసినా తగ్గడంలేదు. వేసిన మందులన్నీ పంటపట్టడం లేదు. పాలు రెండు పూటలా కలిపి అర్ధశేరు ఇస్తున్నది. గేదె ఎండిపోతున్నది. పొదుగు కూడా ఎండిపోతున్నది. పేడ వాసన లేదు. శనగలు, జొన్నపిండి, పులచగుగ్గిళ్ళు, పెసలగుగ్గిళ్ళు మొదలగునవి పెట్టినాము. కానీ ఏమీ

(మిగతా 2 వ పేజీలో)

మొక్కల వేరులను పట్టుకొని నాశనం చేసే నిమటోడ్ పురుగు. (ఈ పురుగుల నిర్మూలన మార్గాలకు ఫిబ్రవరి 12, 26 తేదీల సంచికలు చూడండి)



పశ్చిమ గోదావరి జిల్లాలో నాట్ల సమయంలో నారుమడి నుంచి నారును లాగుతున్న దృశ్యం

ప్రశ్నలు : ప్రత్యుత్తరాలు

నిర్వహణ : డాక్టర్ గూడూరి వెంకటచలం

ప్రక్కి పరహా నరసింహమూర్తి, పురక్కిపేట, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా

ప్రశ్న : నా తాతగారు, నా తండ్రి, నా అన్న - నేను - వ్యవసాయదారులము. తాతలనాటినుంచి వ్యవసాయమన్న చాల ఇష్టము, వ్యవసాయమును గురించి పత్రికగా వ్రాయబడుతున్న "ఆంధ్రజ్యోతి" చదువుచున్నాను.

ఇపుడు నేను-వేసంగిలో కాయకూరగాయలు-కారకాయలపాదులు, బీరపాదులు, పొట్ల పాదులు, అనపపాదులు పెడుతున్నాను, ఈ పాదులు చాలా హెచ్చుగా కాయలు కాయుటకు, ఏరకమునకు ఏ ఎరువులు వేయవలెనో సవిస్తరముగా వ్రాయించ గందులకు ప్రార్థిస్తున్నాను.

సమాధానం: 100 చదరపు గజాల స్థలంలో (కూరగాయలను పెంచునపుడు) అరబండి బాగా చివికిన మెత్తటి పశువుల ఎరువు లేక కంపోస్టు ఎరువు వేసి, అరంగుళాల లోతున, ఆ నేలంతా తిరగవేసి, ఎరువు కలిసిపోయేటట్టు చూచాలి. పాదు మొక్కలు పెరుగుతున్నపుడు అయిదు పౌనుల అమ్మోనియం సల్ఫేటు, 2½ పౌనుల సూపరు ఫాస్ఫేటు, ఒక తట్టెడు కర్రబూడిద-కలిపిన మిశ్రమాన్ని 100 చదరపు అడుగుల నేలలో పెట్టిన పాదులకు ఒక్కొక్క పాదుకు సమానంగా చెంచాడు చొప్పున వేయాలి. దానిని పూర్తిగా నేలలో కలిసేటట్టుగా పాదులలోని మట్టిని త్రవ్వాలి. కాకపోతే ఈ ఎరువులు మిశ్రమాన్ని విత్తనాలు మొలకెత్తేటపుడుగాని, లేక లేతమొక్కలకుగాని వేయరాదు. మొక్కలు పెరుగుదలమీద నున్నపుడే వేయాలి. ఎరువులు వేసిన పాదులకు నీరు పోస్తూ వుండాలి. వేసవిలో పండించే కూరగాయ పాదులకు చాల తక్కువగా ఇలాంటి ఎరువులు వాడాలి. లేక పదిగాలన్నల నీటిలో ఒక ఔన్సు అమ్మోనియం సల్ఫేటు కలిపి పాదులకు నెలకొకసారి పోయవచ్చు. అన్ని రకాల కూరగాయల పైరులకు పైజెప్పిన మాదిరిగా ఎరువులు వేయవచ్చును.

(3 వ కాలం తరువాయి)

యిందులోగల మంచి గుణమేమంటే ఇది చాల మొండిరకం. పడిపోదు. ఇక వేజీ భోగం అనే వరి రకం చాల మంచి దిగుబడి నిస్తుంది. బియ్యం తెల్లనివి. చాల సన్నగా వుంటాయి. ఈ మంచి గుణాలకుతోడు ఈ రకానికొక చెడుగుణమున్నది. అదేమంటే ఇది చాల సున్నితమైనది. పైర తేలికగా వారి పడిపోతుంది. కర్రలో ఏ మాత్రం గట్టిదనం లేదు. ఇక ఈ రెండు రకాలలో గల మంచి గుణాలను రెండింటిని పుణికి పుచ్చుకున్న రకాన్ని సృష్టించడానికి గాను ఈ రెంటికీ కృత్రిమ సంధాన మేర్పరుస్తారు, ఆ వచ్చిన సంతతికింకా చెడుగుణాలు కొద్దిగా విడవకుండా వుంటే అవి పూర్తిగాపోయి, అన్నీ మంచిగుణాలే పుణికి పుచ్చుకొనే వరకూ కృత్రిమ సంధానం చేస్తూనే వుండాలి. ఈ విధంగా చేసినపుడు ఈ రెండు రకాలనుండి బ్రహ్మపురం 11 అనురకం సృష్టించబడింది. మనదేశంలో ఎక్కువ మేలురకపు రకాలను ఈ విధంగానే సృష్టిస్తున్నారు.

నాలుగవ పద్ధతి :

విభిన్న ప్రవృత్తులుగల రెండు రకాల మధ్య కృత్రిమ సంధాన మేర్పరచినపుడు కొన్ని సందర్భాలలో వాటికి పుట్టే మొదటి సంతతికి సంకర ఉత్తేజితశక్తి (హైబ్రిడ్ విగర్) అధికంగా నుండుటచే అవి తల్లి తండ్రుల మొక్కలకంటే ఉత్తమ గుణాలు కలిగి వుంటాయి. రెండవతరం వచ్చేప్పటికి యీ గుణాలు నిలబడి వుండవు. మొదటితరం సంతానం మొక్కలు బలిష్ఠంగా పెరుగుతాయి. వాటి కంకులు, గింజలు చాలాపెద్దవిగా, బొద్దుగా వుంటాయి. మేలురకపు విత్తనాలు కావలెనంటే యీ పద్ధతిని సృష్టించినవాటిని, ప్రథమ సంతతి నుంచే సేకరించవలసి వున్నది. ఎందుకంటే మొదటి సంతతికే యిలాంటి ఉత్తమ గుణగణాలు వుంటాయి. రెండవ తరంలో యీ గుణగణాలు నిలబడి వుండవు. ఈ పద్ధతినే నేడు ఉత్తమ రకపు మొక్కజొన్న విత్తనాలను సృష్టించి మూడు నాలుగు రెట్లధికంగా దిగుబడి సాధిస్తున్నారు.

సంకరోత్తేజిత వీర్యశక్తి ఆధారంగా మేలురకపు సంకర విత్తనాలను అనేక పంటల విషయంలో నేడు సృష్టిస్తున్నారు. సంకరోత్తేజిత వీర్యశక్తి స్వభావం, దాని ప్రభావం ఆచరణలో దానివలన కలిగే లాభాలు మనం ముందు వ్యాసంలో తెలుసుకుందాం.

గురుజుల నరసింహారావు,
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రశ్న : మా దొడ్డిలో రెండు సంవత్సరముల క్రితము బజారులో కొన్న పెద్దదానిమ్మకాయ (చాల పెద్దసైజు) గింజలు పాలిపెట్టినాను. చెట్టు చాలా బాగా పెరిగినది. ఈ సంవత్సరం కాయలు కాస్తున్నది. ఎప్పుడూ పూలలోను, పిందెలలోను చెట్టు నిండివుంటుంది కాని, పేనిన విత్తనమునకు, కాచే కాయలకు సంబంధం మాత్రం ఉండడంలేదు. కాయ నిమ్మకాయంత అవగానే లోపలగింజలు ఎర్రబడతాయి ; నిమ్మకాయ సైజు కన్న ఎక్కువ పెద్దది కాదు. కొన్ని కాయలు పిందెలుగానే రాలిపోతున్నవి. గింజలు బాగా ఎర్రగావుండి, బాగా పండిన పండులాగానే ఉంటుంది. రుచికి మాత్రం బాగా చేదుగా వుండి నోటిలో పెట్టలేము. దీనికి కారణము ఏమిటో, ఏమైనా ఎరువులు ఉపయోగిస్తే, ఈ చేదు పోవునేమో తెలియపర్చగోర్తాను.

సమాధానం : అంటుకట్టిన మొక్కలు నుంచి వచ్చే పండ్లలో నుంచి తీసిన గింజలు నాటినపుడు ఆ వచ్చిన మొక్కలు కానిన కాయలకు అల్లి చెట్టుకాయల గుణగణాలు అబ్బవు. అందుచేత అంటునే నాటాలిగాని, విత్తనాలు నాటడం పనికిరాదు. ఈ విషయమై ఇంతకు ముందు ఒక రిద్దరు పాఠకులు ప్రశ్నలకిచ్చిన సమాధానాలలో చెప్పబడింది.

దేవగుప్తాపు వీరభద్ర ప్రసాదరావు,
మల్లేపల్లి, (పయా) పెద్దాపురం,
తూర్పు గోదావరి జిల్లా.

ప్రశ్న : మా జీడి మామిడి తోటలోని చెట్ల ఆకులు రాలి అవి చనిపోతున్నవి. రెండు

(మిగతా 2 వ పేజీలో)

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

మా డాక్టరుగారగు
వైద్యశ్రీ
శ్రీ గ్రంధేరఘురామగుప్త
యీ కింద వివరింపబడిన
విధముగ పర్యటించెదరు

10—3—62 శనివారము; 11—3—62 ఆదివారము: అడిటర్ బంగళా ప్రక్కనున్న ఓడ్లాండ్ హోటల్ బిల్డింగ్ 1/23 ఏ. స్టేషను రోడ్, కడప.

13—3—62 మంగళవారము;
14—3—62 బుధవారము రూం. నెం. 7 మోహన్ లాడ్జి (బస్ స్టాండులో) చిత్తూరు.

16—3—62 గురువారం,
డా॥ ఆర్. గోపినాథ్ గారి యింటిలో, 28 గ గూడ్ల మెంటను వీధి, (మార్కెట్‌కు ఎదురుగ) తిరుపతి

17—3—62 శనివారము; 18—3—62 ఆదివారము రూం. నెం. 21. గోలంబ్ బ్రదర్స్ హోటల్, నెల్లూరు.

20—3—62 మంగళవార ; 21—3—62 బుధవారము, మోడరన్ హి దూహోటల్ వాల్టరోడ్, కాన్వెంటు వీధి, విజయవాడ-1

23—3—62 శుక్రవారం; 24—3—62 శనివారము, శ్రీ రాధాకృష్ణ లాడ్జి గ్ హోమ్, జి యన్. టి రోడ్, ఏలూరు

26—3—62 సోమవారం ; 27—3—62 మంగళవారం, (ఇదను త్రిరల్ (ఎటిపిబడిన) రాజమండ్రి

29—3—62 గురువారం మోడరన్ కేఫ్. (జిల్లా ముసిఫ్ కోర్టుకు ఎదురుగ) విజయనగరం.

31—3—62 శనివారం, జి వి వి శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ ఎదురుగా, బరంపురం.

2—4—62 సోమవారం వైశ్యుల సత్రం. తుని

6—4—62 శుక్రవార ; 7—4—62 శనివారం, రూం నెం. 17 శ కరీ షేర్ హోటల్, అప్జల్‌గంజ్ (గౌలిగూడమన్ దగ్గర) హైదరాబాదు

9—4—62 సోమవారం రూం నెం. 5, యాసిట్ లాడ్జి గ్, హనుమకొండ. వరంగల్

11—4—62 బుధవారం నికెల్ బిల్డింగ్సు (ధర్మశాల) రైల్వేస్టేషను దగ్గర రాయచూరు.

14—4—62 శనివారం రాయల్ టెంగ్ రూమ్స్. అనంతపురం

కుష్ఠు బొల్లి. మేహ మచ్చలు మేహబొడలు, మేహగడులు, నరాలవాపు, ఉత్తమము. ఉక్షవాయువు. బో కాళ్ళు పిచ్చి మూర్ఛ. పిక్షీయా ఉన్మాదము టి బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి) పక్షవాతములు, కళ్ళద్వారి, పిమసమొదలగు వ్యాధులకు వలవలు, ఔషధములు యిస్తబడును కేటలాగులు కోరువారికి ఉచితముగ పంపబడును.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5-00.

పాత రోగులకు సలహా ఉచితము

గమనిక : డాక్టరుగారి వద్ద ఔషధములు లభించును. ఔషధములు తీసికొనగోరువారు డాక్టరు గారికి పూర్తి మొత్తము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రూ 20/- లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి. పి. గా పంపబడును.

ఫోను: నెం 22
టెలిగ్రం: "లెప్రసీ"

మేనేజరు,
"ఆంధ్రజ్యోతి ప్రొడక్ట్స్"
మాచర్ల, కర్నూలు జిల్లా

మైసూరులో ఏడుగురు మంత్రుల పరాజయం

కాంగ్రెస్‌కు మూడింట రెండువంతుల సీట్లు; పి. ఎస్. పి. బలం కొద్దిగా పెరుగుదల

బెంగుళూరు, మార్చి 4—

మైసూరు శాసనసభకు జరిగిన మూడవ జనరల్ ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తే—రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖులైన వారిలో ఎక్కువమందిని ఓటర్లు తిరస్కరించినట్టు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది.

మూడింట రెండు వంతుల మెజారిటీని సంపాదించుకున్నప్పటికి కాంగ్రెసే అన్నిటిలోకి ఎక్కువ నష్టపడింది. దాదాపు డజను మంది ప్రముఖ నాయకులను ఈ పార్టీ కోల్పోయింది.

208 మంది సభ్యులుగల అసెంబ్లీలో కిందటిసారి కాంగ్రెసు సభ్యులు 151 మంది కాగా, ఈ సారి 139 మంది మాత్రమే వున్నారు. అంటే 12 స్థానాలను కాంగ్రెసు కోల్పోయిందన్నమాట.

పి ఎస్. పి. సభ్యుల సంఖ్య 18 నుంచి 20 కు, కమ్యూనిస్టుల సంఖ్య ఒకటి నుంచి మూడుకు పెరిగింది. కొత్తగా రంగంలో దిగిన స్వతంత్రపార్టీకి తొమ్మిది, సోషలిస్టులకు ఒకటి స్థానాలు లభించాయి. ఇండిపెండెంట్స్‌ను వేరే గ్రూపుగా జమకడితే వారి సంఖ్య 36. అంటే రెండు మూడ్రాలమే క్రితం సారికంటె తగ్గింది. రిపబ్లికన్ పార్టీకి ఇదివరలో వున్న రెండు స్థానాలు కూడా ఇప్పుడు పోయాయి. జనసంఘం కూడా తుడుచుకుపోయింది.

పి. ఎస్. పి. సంఖ్యాబలం స్వల్పంగా పెరిగినా, ఆ పార్టీ ప్రముఖ వ్యక్తులందరూ ఓడిపోయారు.

129 మంది అసెంబ్లీ సభ్యులు ఎన్నికలలో పోటీచేయగా 69 మంది మాత్రమే తిరిగి గెలిచారు. 95 మంది కాంగ్రెసు ఎమ్. ఎల్. ఏ. లలో 60 మంది మాత్రమే గెలిచారు. వడకొండు మంది కాంగ్రెసు ఎం పి. లలో ఒక్కరే గెలిచారు. 28 మంది ఇండిపెండెంటు ఎం. ఎల్. ఏ. లలో నలుగురు మహారాష్ట్ర ఏకీకరణ సమితి అభ్యర్థులతో సహా ఎనిమిది మంది మాత్రమే గెలిచారు.

మొత్తం 679 మంది అభ్యర్థులలో కాంగ్రెసు అభ్యర్థులు 208, పి, ఎస్. పి. 84, జనసంఘం 63, స్వతంత్రపార్టీ 59, కమ్యూనిస్టుపార్టీ 31, రిపబ్లికన్‌పార్టీ 19, సోషలిస్టుపార్టీ 9 స్థానాలకు పోటీచేశారు, ఇండిపెండెంట్స్ 206 మంది 137 సీట్లకు పోటీ చేశారు.

ఓడిపోయిన ప్రముఖులలో పి. సి. సి అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ఒకరు. ఈయనను హోసదుర్గలో ఒక పి. ఎస్. పి అభ్యర్థి ఓడించాడు. ఎన్నికలలో నిలబడిన 11 మంది మంత్రులలో శ్రీయుతులు వైపంత బాలిగా, కడిదల్ శ్రీ మంజప్ప, అన్నారావు గణముఖి, వీరేంద్ర పాటిల్ - ఈ నలుగురే గెలుపొందారు. ఓడిపోయిన మంత్రులలో పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ చెన్నబసప్ప కూడా వున్నారు.

జిల్లాల వారీగా చూస్తే కాంగ్రెసుకు వచ్చిన స్థానాలు ఇలా వున్నవి:

బీదరులో ఆరు స్థానాలలో నాలుగు, గుల్బర్గ-13 లో ఎనిమిది, బీజపూర్-15 లో 14, బెల్గాం-18 లో 12, రాయచూరు-10లో ఏడు, ఉత్తరకనరా - అయిదులో నాలుగు, ధార్వార్-17లో 16, బళ్ళారి - ఎనిమిదిలో నాలుగు, షిమోగా-ఏడులో అయిదు, చిక్కమగలూరు - అయిదులో మూడు, హాస్సన్ - ఎనిమిదిలో నాలుగు, చిత్రదుర్గం తొమ్మిదిలో ఏడు, దక్షిణ కనరా-14లో తొమ్మిది, టుంకూరు - 12లో అయిదు, బెంగుళూరు-23లో 15, మాండ్య - ఎనిమిదిలో నాలుగు, కోలారు-12 లో ఆరు, మైసూరు-16లో పది, కూర్గు-రెండింటికి రెండు.

ప్రతి పక్షాలు సాధించిన విజయాలలో చెప్పుకోదగినవి కర్ణాటక ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ శివప్ప, లోహియాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. గోపాలగౌడ గెలవడం. కాని ఇప్పటి అసెంబ్లీలో పి. ఎస్. పి. నాయకుడు శ్రీ జె. హెచ్. మల్లారాధ్య ఓడిపోయారు. పి. ఎస్. పి. మాజీ నాయకులు శ్రీ వి. శ్రీనివాసశెట్టి, శ్రీ పుట్ట రామయ్యకూడా అపజయంపొందారు.

కాంగ్రెసుపై తిరుగుబాటు చేసి నిలిచిన 50 మందిలో ఏడుగురు మాత్రమే గెలిచారు. 26 గురు స్త్రీలు పోటీ చేయగా, వీరిలో 17-గురు కాంగ్రెసువారు, ఒక పి. ఎస్. పి, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని గెలిచారు.

రాజ్యసభలో కాంగ్రెస్ బలం

కొత్త ఎన్నికల తర్వాత కొంత తగ్గగల సూచన

న్యూఢిల్లీ, మార్చి 3— ఈ నెలాఖరులోపుగా రాజ్యసభకు జరిగే ఎన్నికలు పూర్తయిన తర్వాత సభలోని కాంగ్రెస్‌పార్టీ బలం నూటికి 15 వంతుల వరకు తగ్గిపోగలదని తెలుస్తున్నది.

ఏప్రిల్ రెండవ తేదీన 73 మంది రాజ్యసభ సభ్యులు రిటైర్ అవుతున్నారు. వారిలో 64 మంది కాంగ్రెస్‌వాదులు ఉన్నారు.

కొత్తగా ఏర్పడిన శాసన సభల దృష్ట్యా ఆంధ్ర, అస్సాం, ఢిల్లీ, త్రిపురల నుంచి కాంగ్రెసుపార్టీ రాజ్యసభలోని తన ప్రాతినిధ్యాన్ని సరిగా నిర్వహించ వచ్చునని చెల్లడవుతున్నది. పోతే ఇతర రాష్ట్రాలనుంచి కాంగ్రెసు ప్రాతినిధ్యం కొంతవరకు తగ్గవచ్చు.

ఇప్పటి పార్లమెంటు చివరి సమావేశం

12 వ తేదీన రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 3 — రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ నెల 12 వ తేదీన ఇప్పటి పార్లమెంటు చివరి సమావేశానికి ప్రారంభోత్సవంచేసి రెండు సభలలోను సంప్రదాయప్రకారం ప్రసంగిస్తారు.

ఆయన ఆరోగ్య పరిస్థితి అంతగా దాగుండకపోవడంవల్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చాలవరకు తగ్గించవచ్చునని, మామూలుగా ఉండే ప్రెసిడెన్షల్ ఊరేగింపును రద్దు చేయడంగాని, లేక తగ్గించడంగాని జరుగగలదని తెలుస్తున్నది.

ఓడిన మంత్రుల పోర్టుఫోలియోలు

ముఖ్యమంత్రిచే స్వీకారం

హైదరాబాద్, మార్చి 3—ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీమతి మసూమాబేగం పోర్టుఫోలియోలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు స్వీకరించారు.

ఎక్కువ ఓట్లు పోల్ అయిన కాంగ్రెసు అభ్యర్థి

శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి విజయనగరంలో సన్మానం

విజయనగరం, మార్చి 4 — రాష్ట్ర అసెంబ్లీకి విజయనగరం నియోజకవర్గంనుంచి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ అభ్యర్థికి రానంత అధికంగా ఓట్లు వచ్చాయి. ఈయనకు ప్రత్యర్థిపై సుమారు 30 వేల ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈ సందర్భంలో విజయనగరంలో డాక్టర్ బి. వి. సంజీవరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో, శ్రీ శ్రీరామ మూర్తి, విజయనగరం రాజకుమార్, పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పట్నాయక్ ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ అప్పన్నదొర శ్రీ భాట్టం శ్రీరామమూర్తిని అభినందించారు.

వాతావరణం

మద్రాసు, మార్చి 4 — ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలోను, తెలంగాణాలోను వచ్చే 5 వ తేదీ సాయంత్రం లోపుగా అక్కడక్కడ వర్షపుజల్లులు పడవచ్చును.

రానున్న 24 గంటల వరకు ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం పొడిగా వుంటుంది.

నేటి ఉష్ణోగ్రత 90 డిగ్రీలు (ఎఫ్).

కృపలానీ, మీనన్‌ల సమావేశం

బొంబాయి, మార్చి 4-ఉత్తర బొంబాయి ఎన్నికల రంగంలో హోరా హోరీ పోరాటం జరిపిన రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, ఆచార్య కృపలానీలు నిన్న ఉదయం ఇక్కడ సౌహార్దపూర్వక సంభాషణలు జరిపారు.

ఎన్నికలలో విజయం సాధించిన శ్రీ మీనన్ నిన్న ఉదయం శ్రీ కృపలానీ స్వగృహానికి వెళ్ళి 15 నిముషాలసేపు ఆయనతో సంభాషించారు. వారి సంభాషణలలో రాజకీయ విషయాలుగాని, ఉత్తర బొంబాయి ఎన్నిక విషయంగాని తలెత్తలేదు.

చెల్లని ఓటు లేని నియోజకవర్గం

లక్నో, మార్చి 4—పరేహార్ జిల్లాలోని కిషన్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో చెల్లని ఓటు ఒక్కటి కూడా పడలేదు.

ఈ నియోజకవర్గంనుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేశారు. మొత్తం 83,895 ఓట్లలోను 39,276 ఓట్లు పోలైనవి.

ఖట్మండూపై గుర్తు తెలియని విమానాలు

గత నెలాఖరులో ఎగిరినవట

ఖట్మండూ, మార్చి 4— గతనెల 26, 27,28 తేదీలలో ఖట్మండూపై గుర్తు తెలియని కొన్ని విమానాలు ఎగిరినవని తెలియవచ్చింది.

అవి పశ్చిమాన్నుంచి తూర్పువైపుకు 40 వేల అడుగుల ఎత్తులో ఎగురుతూ వెళ్ళినవట.

నేపాలీ ప్రభుత్వం కలకత్తా, న్యూఢిల్లీలలోని ఎయిర్ కంట్రోల్ టవర్స్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇండియా విమానాలేవీ నేపాల్ మీదుగా ఎగరలేదన్న విషయం వెల్లడయింది.

గోవా పరిపాలన

త్వరలో ఆర్డినెన్సు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4—గోవా, దయ్యూ దామన్‌ల పరిపాలన విషయమై కొంతరోజులలోనే ఆర్డినెన్స్ ఒకటి జారీ అవనున్నదని అధికారికత్వా నిన్న నిక్కడ తెలియపరిచింది.

గోవా, దయ్యూ, దామన్‌లను కేంద్ర పాలితప్రాంతంగా పరిగణించడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించడానికి వచ్చే పార్లమెంటు సమావేశంలో చేయనున్న బిల్లును పురస్కరించుకొని ఈ ఆర్డినెన్సు జరుగుతుంది.



తమ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారిని తణుకు పౌరులు ఊరేగించబోయే ముందు తీసిన ఫొటో

పాక్ రాజ్యాంగంపై కాశ్మీర్ ప్రధాని విమర్శ

"నియంతృత్వమే ప్రాతిపదిక" అని బక్షీ వ్యాఖ్య

శ్రీనగర్, మార్చి 4—

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగానికి నిరంకుశత్వమే ప్రాతిపదిక అని, ప్రజల అభీష్టానికి అందులో చోటులేదని కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ విమర్శించారు.

నిన్న ఇక్కడ జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అన్ని అధికారాలను హస్తగతం చేసుకున్నారని, అదే సంప్రదాయం జేసుకున్నారని, అది కేవలం నియంతృత్వమేనని వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌లో పరిస్థితి ఆ విధంగా వుండగా ఇండియాలో ప్రజాస్వామ్య శక్తులు ప్రగతి పథంలో పురోగమిస్తున్నాయని, ఇండియాలో అంతర్భాగమైన కాశ్మీర్ ప్రజలు ఈ లక్ష్యసాధనలో తమ పాత్రను సక్రమంగా నిర్వహిస్తున్నారని శ్రీ బక్షీ ఉద్ఘాటించారు.

ఇండియాలో కాశ్మీర్ విలీనం కావడం తెలివైన పనిగా పరిణమించలు. సంఘటనలు ఋజువు పరిచాయని ఆయన అన్నారు.

మిగతా దేశంతో దాటు పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటున్నందువల్ల రాష్ట్రప్రజలు ప్లెబిసైటు జరపాలనడం పంటి వ్యర్థ ప్రతి పాదనలను పరిగణించడం లేదని కాశ్మీర్ ప్రధాని పేర్కొన్నారు.

కటాంగా నగరాలపై దాడికి అదౌలా కుట్ర

—పత్రికా గోష్ఠిలో షోంబే ఆరోపణ

ఎలిజబెత్‌విల్, మార్చి 4 —

కాంగో ప్రధాని అదౌలా ఆల్బర్ట్‌విల్‌లో వున్నారని, దాని సమీపంలో వున్న నగరాలపై దాడి జరపడానికి ఆయన సమితికి చెందిన ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతున్నారని కటాంగా ప్రెసిడెంట్ షోంబే మొన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ఆరోపించాడు.

సిరిల్ అదౌలాతోపాటు కాంగో జనరల్ జోసఫ్ మెబుటూ, విక్టర్ లుండులా, కాంగోలో సమితి సైన్యాధిపతి జనరల్ మెకియోన్‌లు కూడా అక్కడ వున్నారని ఆయన చెప్పారు.

అదౌలాను కలుసుకొనాలని తాను ఇప్పటికి వాంఛిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. అయితే లియోపార్డ్‌విల్‌లో అటువంటి సమావేశం జరగడానికి ఆయన కొన్ని షరతులను పేర్కొన్నారు.

ఉత్తర మధ్య కటాంగాలోని రెండు నగరాలపై దాడిచేయడానికి కాంగో సైనికదళాలు కుట్ర జరుపుతున్నందుకు అదౌలాకు ఆక్షేపణ తెలియజేస్తూ ఒక లేఖ పంపినట్టు కూడా షోంబే చెప్పారు.

కాంగో జాతీయ సైన్యం ఆక్రమించుకొన్న కాంగోలోను కటాంగా సైన్యం తిరిగి ఆక్రమించింది.

కాంగోలో ఇక్కడకు వెయ్యి కిలోమీటర్ల ఉత్తరంగావుంది. దానికి ఈశాన్యంగా టాంగన్యీకా సరస్సు ఒడ్డున అల్బర్ట్‌విల్ వుంది. ఆ నగరం కాంగో జాతీయ సైన్యం ఆధీనంలో వుంది.

సమితి సహాయంతో కాంగో సైన్యం అల్బర్టువిల్ చేరిందని షోంబే చెప్పారు.

"మన సోదరుల మధ్య తిరిగి రక్తపాతం జరగకుండా నివారించవలసిన బాధ్యత కాంగో నాయకులమైన మన్నపై వుంది" అని షోంబే కాంగో ప్రధాని అదౌలాకు పంపిన లేఖలో తెలియజేశారు.

కాంగో జాతీయ సైన్యం దాడిచేస్తుందని అనుకొంటున్న ప్రాంతాలలో కటాంగా ప్రభుత్వం తగు జాగ్రత్త చర్యలు తీసుకొన్నదని కూడా షోంబే పత్రికా విలేకరులతో చెప్పారు.

అదౌలాకు పంపిన లేఖలో షోంబే పేర్కొన్న షరతులు:

1. తనను అరెస్టు చేయవలెనని కాంగో పార్లమెంట్ జారీచేసిన వారంట్‌ను రద్దు చేయాలి.

2. తాను లియోపార్డ్‌విల్‌లో వుండగా పార్లమెంట్ కొత్త వారంట్‌ను జారీచేయదన్న హామీ ఇవ్వాలి.

3. తాను లియోపార్డ్‌లో వుండగా కటాంగాపై సమితి ఎటువంటి కవ్వింపు చర్యలు చేయరాదు.

అదౌలా - షోంబే సమావేశం జరుగుతుందా లేదా అని మొన్న సాయంత్రం ఎలిజబెత్‌విల్‌లోని లాబీవర్గాలు విస్మయం ప్రకటిస్తున్నాయి.

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసిన 498మంది అభ్యర్థులు తమ ధరావతులను కోల్పోయినట్టు జైపూరు వార్త.

పాకిస్తాన్ మంత్రి శ్రీ భుట్టో

కాశ్మీర్ పోర్టుఫోలియో అప్పగింత

కరాచీ, మార్చి 4— పాకిస్తాన్ ఇంధనాలు, విద్యుచ్ఛక్తి, సహజ సంపదల మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టోకు కాశ్మీర్ వ్యవహారాల మంత్రిత్వ శాఖనుకూడా అదనంగా అప్పగించారు. ఇదివరలో ఈ శాఖను ప్రస్తుతం చీఫ్ ఎంక్షన్ కమిషనర్‌గా నియమితుడైన అత్తార్ హుస్సేన్ నిర్వహించారు.

ఫ్రాంకో - అల్జీరియన్ చర్చలు

మంగళవారంనాడు పునఃప్రారంభం

పారిస్, మార్చి 3— అల్జీరియా జాతీయ విమోచన సమితి ప్రతినిధులకు, ఫ్రెంచి ప్రభుత్వానికి మధ్య తుది చర్చలు రేపు మంగళవారంనాడు ప్రారంభం కాగలవని అభిజ్ఞవర్గాల ద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీమతి జాక్విలిన్ కెనెడీ

12 వ తేదీ ఉదయం న్యూఢిల్లీలో రాక

వాషింగ్టన్, మార్చి 3— ప్రెసిడెంట్ కెనెడీ సతీమణి శ్రీమతి జాక్విలిన్ ఇండియా, పాకిస్తాన్‌ల పర్యటన నిమిత్తం మార్చి 12 వ తేదీ ఉదయానికల్లా న్యూఢిల్లీ చేరుకొనగలరని వైట్ హౌస్ నేడిక్కడ ప్రకటించింది

ఉద్యోగులలో సహకార భావం అభివృద్ధి

శ్రీ కృష్ణమీనన్ ఉద్బోధ

బొంబాయి, మార్చి 4—

బొంబాయిలో భారత నౌకాదళ కేంద్రం సహకార ద్యాంకికి కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ముప్పై సంవత్సరాలక్రింద 50 మంది సభ్యులతో నౌకా కేంద్రంలో చిన్న సహకారసంస్థగా స్థాపించబడిన ఈద్యాంకికిలో ప్రస్తుతం ఆరువేలమంది సభ్యులు ఉన్నారు. నౌకాదళ కేంద్రంలో పనిచేసే పౌర ఉద్యోగుల ఉపయోగార్థమై ఈ ద్యాంకి స్థాపించబడింది

శ్రీ కృష్ణమీనన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, పౌర ఉద్యోగులు తమ జీవితంలో వివిధరంగాలలో సహకార భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పరస్పర సహాయానికై సహకారాన్ని పెంపొందించడానికి ఉద్యోగులు కృషిచేయాలని ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమీనన్‌కు నౌకా కేంద్రపద్దరియర్ అడ్మిరల్ ఎస్. జి కర్మార్కర్, ఇతరనౌకాదళ అధికారులు స్వాగతమిచ్చారు.

చౌడేపల్లి బ్లాకు ప్రథమ యువజన సమితి

చౌడేపల్లి, మార్చి 4—చిత్తూరు జిల్లా చౌడేపల్లి పంచాయతి సమితిలోని చదుం గ్రామంలో ఇటీవల చౌడేపల్లి బ్లాకు ప్రథమ యువజన సమితి స్థాపించబడింది. ఈ సమావేశానికి 53 యువజన సంఘాలనుంచి అధ్యక్షులు, సభ్యులు మొత్తం 120 మంది హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు పరిసర పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యాయులు, సమితి సిబ్బంది కూడా హాజరైనారు.

సమితి అధ్యక్షులు శ్రీ వారణాశి రామస్వామిరెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ యువజన సంఘాలు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు.

శ్రీయుతులు కె. వి. పతి, వి. ఎం. రాచయ్య, గుంటూరు రామకృష్ణయ్య, ఎస్. వెంకట్రావుగార్లు యువజన సంఘాలు ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఈ క్రింద వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ రెడ్డివారి ప్రభాకరరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ డి. నాగభూషణం, కార్యదర్శి: శ్రీ కడియాల లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీ జి. వి. నాయుడు, కోశాధిపతి: శ్రీ డి. రామిరెడ్డి.

అనంతపురం జిల్లా పరిషత్తు బడ్జెట్టు

అనంతపురం, మార్చి 4— జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశం పరిషత్ భవనంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగింది. శ్రీ ఎగవీధి చిదంబరరెడ్డిగారు జిల్లా పరిషత్ అధ్యక్షపదవికి రాజీనామా దాఖలుచేశారు. వైస్-ప్రెసిడెంట్ శ్రీ యల్. చిన్నప్పరెడ్డిగారికి వార్డు అప్పగించారు. శ్రీ చిన్నప్పరెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ టి. బాలకృష్ణన్ కూడా సమావేశానికి హాజరైనారు .బడ్జెట్టు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

రైలు ఇంజను నడిపిన మూగ బాలుడు

మైసూరు, మార్చి 4—దాహంతో వున్న ఒక మూగ బాలుడు రైలు ఇంజన్‌లో ప్రవేశించి దానిని నడిపిన సంఘటన ఇక్కడ జరిగింది.

పది సంవత్సరాల మూగబాలుడు తన దాహం తీర్చుకొనేదానికి ఇక్కడ మీటర్‌గేజ్ యార్డ్‌లో డ్రైవర్ లేని రైలు ఇంజన్‌లో ప్రవేశించాడు.

మంచినీళ్ళకని రెగ్యులేటర్‌ను పైకి ఎత్తడంతో రైలు ఇంజను గంటకు 15 మైళ్ళ వేగంతో నడవడం ప్రారంభించింది.

ఇదివరలో క్లీనర్‌గా పనిచేసిన మధుసూదయ్య అనే రైల్వే ఉద్యోగి ఇది చూసి, సైకిలు మీద వెళ్ళి ఇంజన్‌లో ప్రవేశించి రెగ్యులేటర్‌ను దించడం ద్వారా ప్రమాదాన్ని నివారించాడు.

ఆ బాలుని పోలీసులు అరెస్టు చేశారు.

ఆంధ్ర ప్రజానీకానికి అయ్యదేవరవారి సేవ

ప్రశంసనీయమని రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల జోహార్లు

విజయవాడ, మార్చి 4—శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంచలుగారి మృతికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తన సంతాప సందేశాన్ని పంపిస్తూ, సాహిత్యం, చారిత్రక విషయాలలో విశేషాభిమానుగల శ్రీ అయ్యదేవరవారు ఆంధ్రప్రజానీకానికి అశేష సేవ చేశారని ఉద్గమించారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తన సంతాప సందేశాన్ని పంపుతూ, ఆంధ్ర రాజకీయ రంగంలోని ఒక ప్రముఖవ్యక్తి పోయారని అన్నారు.

పొగాకు పంట అభివృద్ధి సమస్య

పరిశీలనకై సమిష్టి సంఘం ఏర్పాటుకు కేంద్రసంఘం నిర్ణయం

బొందాయి, మార్చి 4— దేశంలో పొగాకుపంట ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, తగిన కృషి చేయాలని, దేశమంతటా పొగాకుపంటను విస్తరింప జేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ పంటను కొత్తగా ప్రవేశపెట్టిన ప్రాంతాలలో సహకార మార్కెటింగు సొసైటీలను నెలకొల్పాలని భారతీయ కేంద్ర పొగాకుసంఘం నిన్న ఇక్కడ జరిపిన వదిహేడవ వార్షిక సమావేశంలో నిర్ణయించింది.

దేశంలోని కొత్త ప్రాంతాలలో పొగాకు పంటను ప్రవేశ పెట్టడగు విషయమై పరిశీలించడానికి బిడి ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన భారతప్రభుత్వ వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ జె. ఎస్. పటేల్ ప్రసంగిస్తూ, 1959 - 60 సంవత్సరంలో 3.7 లక్షల హెక్టార్ల ప్రదేశంలో 2,880 లక్షల కిలోగ్రాముల పొగాకు ఉత్పత్తికాగా, 60 - 61 సంవత్సరంలో 3.9 లక్షల హెక్టార్ల ప్రదేశంలో 2,990 లక్షల కిలోగ్రాముల పొగాకు ఉత్పత్తి చేయబడిందని తెలియజేశారు.

విదేశాలకు చేసిన పొగాకు ఎగుమతులను గురించి చెబుతూ, 1959-60 సంవత్సరంలో 14.5 కోట్ల రూపాయల విలువచేసే 41.1 మిలియన్ల కిలోగ్రాముల పొగాకు ఎగుమతి చేయబడగా, 60-61 సంవత్సరంలో 15.7 కోట్లు విలువచేసే 47.5 మిలియన్ల కిలోగ్రాముల పొగాకు ఎగుమతి చేయబడిందని ఆయన చెల్లడించారు.

మన పొగాకు ఉత్పత్తులకు ముఖ్యమయిన మార్కెట్లు 60-61 సంవత్సరంలో బ్రిటన్, రష్యా, ఈజిప్ట్, బెల్జియం, నెదర్‌లాండ్స్, ఫ్రాన్సు, పశ్చిమాఫ్రికా, సింహళం, ఈజిప్టు, సింగపూరు చేశాలని డాక్టర్ పటేల్ తెలియజేశారు.

ఈ ఏడాదికి తమ సంఘం ఉపాధ్యక్షునిగా శ్రీ ఎస్. మెహతాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

మోటూరు జిల్లాపరిషత్ హైస్కూలు వార్షికోత్సవం

మోటూరు, మార్చి 4—మోటూరు జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం గత నెల 17 వ తేదీన జరిగింది. సభకు శ్రీ సి. ఉమా రామలింగమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఘంటా ఆదినారాయణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ బి హెచ్. కృష్ణమూర్తి పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ ఎం. కామేశ్వరశర్మ (బి. టి. ఓ-మోటూరు) ఆటల, సాహిత్య పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ ఎ. వి సుబ్బారావు కూడా ప్రసంగించారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి.

బహుమతి బాండ్ల అమ్మకం

ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ స్థానం

హైదరాబాద్, మార్చి 4 — జాతీయ పొదుపు ఉద్యమంలో ఒక భాగంగా బహుమతి బాండ్ల పద్ధతిని 1960 సంవత్సరం ఏప్రిల్ మాసంనుంచి దేశం అంతటా అమలు జరుపుకున్నారని, ఇంతవరకు బహుమతి బాండ్ల కలుపు ఆరుసార్లు జరిగిందని శ్రీమతి లలితా సదార్ ఈ నెల ఒకటవ తేదీనఇక్కడ జూబిలీహాలులో జరిగిన ఏడవ త్రైమాసిక బహుమతి బాండ్ల కలుపుకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

1961 డిసెంబర్ మాసాంతానికి దేశంలో ఎక్కువ బహుమతి బాండ్లు అమ్మిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ స్థానం లభించింది.

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ పొదుపు ఉద్యమం క్రింద రెండ్రోజుల్లో కోట్ల రూపాయలు సేకరించాలని, ప్రజలు ఈ జాతీయ పథకంలో విరివిగా పాల్గొని, నవభారత నిర్మాణానికి సహాయం చేయాలని శ్రీమతి సదార్ విజ్ఞప్తి చేశారు.

బహుమతి బాండ్ల ప్రాపర్టీ డేవిస్ సంఘం అధ్యక్షులు శ్రీ అక్బర్ అలీఖాన్ అంతకుముందు మాట్లాడుతూ ఈ పథకం ప్రాముఖ్యతను గురించి వివరించారు.

నాలుగు నదులకు ప్రత్యేకంగా బోర్డుల ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 4 — మహానది, మాహీ, నర్మదా, తపతి నదులకు నదీజలాల బోర్డులను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదని తెలుస్తున్నది. ఈ బోర్డుల నియామకానికి ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు పేరా లంగీకరించినట్టు తెలియవచ్చింది.

అంతర రాష్ట్ర నదులు, నదీలోయల అభివృద్ధి ముఖ్యమైన విషయాలలో ఈ బోర్డులు రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులుగా పని చేస్తాయి.

వసతిగృహాల నిర్మాణం

కేంద్రంచే ఎనిమిదికోట్లు మంజూరు

మద్రాసు, మార్చి 3— పెద్ద పట్టణాలలో వసతి గృహాలను నిర్మించే స్వచ్ఛంద విద్యా సంస్థలకు తృతీయ ప్రణాళికా కాలంలో ఎనిమిదికోట్ల రూపాయలను మంజూరు చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

1961 జనాభా లెక్కల ప్రకారం పది లక్షలకు తక్కువకాకుండా జనాభా ఉన్న పెద్ద పట్టణాలలో కళాశాల విద్యార్థులకోసం నిర్మించే వసతిగృహాలకు ఈ ధన సహాయం చేస్తారు.

విశాఖపట్నం జిల్లాలో మూడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, మార్చి 4 —విశాఖపట్నం జిల్లా గాలువాక, మింటిలోను, మాలాపురం కార్మికవాడలోనూ 41 వీధి దీపాలకు, 170 ఇండ్లకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకాన్ని విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్‌ఇంజనీర్ ఆమోదించారు. దీనికై అయిన 94,560 రూపాయలను మంజూరు చేశారు.

శ్రీకాకుళంజిల్లా బొబ్బిలి రాజుకాలోని రంగంపేట గ్రామంలో ఒక పాఠశాలకు సంస్థకు, 24 ఇండ్లకు, 4 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రతిపాదనను కూడా చీఫ్ ఇంజనీర్ ఆమోదించారు. దీనికై 24,900 రూపాయలు మంజూరు అయింది.

శ్రీకాకుళంజిల్లా బొబ్బిలి మునిసిపాలిటీలోని గొల్లపల్లిలో 12 గృహాలకు, అదనంగా 24 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పథకాన్ని కూడా ఆయన ఆమోదించి దీనికింద 12,900 రూపాయలు మంజూరు చేశారు.

బందరులో యువతి అదృశ్యం

పోలీసులకు ఫిర్యాదు

ఒంగోలు, మార్చి 4—ఒంటుపల్లి జిల్లా ప్యూను శ్రీ కొల్లా రాఘవయ్య, తన కుమార్తె సుబ్బాయి కిల్పించడంలేదని, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫ

"ఉత్తమ దేశభక్తుని మనం కోల్పోయాము"

అయ్యదేవరవారి అస్తమయానికి గిరి, బూర్గుల, సచార్ ప్రభృతుల సంతాపం

విజయవాడ, మార్చి 4— "పద్మభూషణ" డాక్టర్ అయ్యదేవర కాళేశ్వరరావు మరణానికి తమ సంతాపం ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ఈ క్రింది సందేశాన్ని పంపించారు:

"శ్రీ కాళేశ్వరరావు ప్రముఖ దేశభక్తుడు. సౌమ్యత, సామర్థ్యాల కారణంగా లెజిస్లేటివ్ అసెంబ్లీలోనేకాక, బయట ప్రజలచే కూడా ఆయన అమితంగా గౌరవించబడ్డారు. ఆయన మరణం ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి తీరని లోటు కలిగించింది. శ్రీ కాళేశ్వరరావు ఆత్మకు శాంతి కలుగుగాక."

శ్రీ వి. వి. గిరి

"ఆప్తమిత్రుడు శ్రీ కాళేశ్వరరావు ఆకస్మిక మరణవార్త విని చాలా విచారించాను. దేశం ప్రముఖ దేశభక్తుని కోల్పోయింది." అని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి తమ సంతాప సందేశంలో ప్రకటించారు.

శ్రీ బూర్గుల

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు శ్రీ కాళేశ్వరరావు మృతికి తమ సంతాప సందేశాన్ని పంపిస్తూ, శ్రీ కాళేశ్వరరావు ఆకస్మిక మరణానికి దిగ్భ్రాంతి చెందానని, భారతదేశం ప్రముఖ కాంగ్రెస్ నాయకుని కోల్పోయిందని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి తమ సందేశంలో భారత జాతీయ సమర రంగంలో పార్గొన్న గొప్ప నాయకుడు మనకిక లేడని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రకటించారు.

శ్రీ రాజగోపాలచారి

"శ్రీ కాళేశ్వరరావు ఆకస్మిక మరణ వార్త నాకు చాలా విచారం కలిగించింది. నేను ఒక మంచి స్నేహితుని, సౌమ్యుడైన సహచరుని, నిస్వార్థ దేశభక్తుని కోల్పాయాను" అని శ్రీ సి. రాజగోపాలాచారి తమ సంతాప సందేశంలో వివరించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ సందేశం పంపిస్తూ, స్వాతంత్ర్యోద్యమంలో తీవ్రంగా పోరాడిన మహనీయవ్యక్తి శ్రీ కాళేశ్వరరావు అని ఆయన మరణం అత్యంత విచారకరమని ప్రకటించారు.

శ్రీ కాళేశ్వరరావు మృతికి తమ గాఢ సంతాపం ప్రకటిస్తూ ఈ క్రిందివారుకూడా తమ సందేశాలను ప్రకటించారు.

శ్రీ యు. ఎన్. దేబర్, శ్రీ పి. వి. రాజమన్నార్, తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ అంగేశన్, శ్రీ కె.సి. రెడ్డి, శ్రీ చూడాపాటి హనుమంతరావు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ బి. రామచంద్రారెడ్డి, శ్రీ మహమ్మద్ ఇబ్రహీం.

శ్రీ మోటూరు సత్యనారాయణ సంతాపం

హైదరాబాద్, మార్చి 4 —"శ్రీ కాళేశ్వరరావుగారి నిర్యాణంతో ఆంధ్ర ప్రజాహిత జీవనమండలంనుంచి ఒక దివ్యతేజస్సును విరజిమ్మే మహానక్షత్రం రాలిపోయింది. గత నలభై సంవత్సరాలుగా అనేక రంగాలలో ఆయన ఎడతెగని సేవ చేశారు. రాజకీయ, సారస్వత, సాంఘిక రంగాలలో వారు చూపిన ప్రతిభ అసమానము. ప్రబల ప్రేమాదరాలు చూరగొన్న నాయకునిగా ఆయనకు ఆయనే సాటి. విశాలాంధ్ర ప్రజలలో వేలాది ప్రజాసేవకులను తయారు చేశారు.

"కాళేశ్వరరావుగారు అస్తమించినా ఆంధ్రులలోఅమరులుగావుం డిపోగలరు" అని తెలుగు భాషా సమితికార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు జోహారు లర్పించారు.

శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు

విశాలాంధ్ర ఉద్యమ నాయకులు, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయం దేశానికి తీరనిలోటని శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు తన సంతాపాన్ని ప్రకటించారు.

చల్లపల్లి రాజా

బందరు, మార్చి 4—"శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు తమ జీవయాత్రముగించారన్న ఆకస్మిక వార్త నాకు అత్యధిక దుఃఖాన్ని కలుగజేసింది. వారి మరణం ఆంధ్రదేశానికి తీరని లోటు భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పూజ్య బాపూజీ నాయకత్వాన జరిగిన అన్ని ఉద్యమాలలోను వారుపాల్గొన్నారు. ఆంధ్ర శాసనసభాస్పీకర్ పదవిని అతి సమర్థతతో నిర్వహించిన అనుభవశాలి. జాతీయవాదిగా, పత్రికగా, రచయితగా ఆయన ఆంధ్రదేశానికి అపార సేవచేసి ఆంధ్రుల ఆదరాభిమానాలను పొందగలిగిన మహనీయులు. ఈ ఎన్నికలలో తన విజయవార్తను వినకుండానే కన్నుమూసిన కర్మధీరుడు. వివిధ సమస్యలను పరిష్కరించ పలసిన ఈ సమయంలో వారి మృతి ఆంధ్రావనికి తీర్చనిలోటు.

వారి కుటుంబానికి నా సంతాప సానుభూతులు తెలియజేసు కుంటున్నాను" అని శాసన సభ్యులు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రకటించారు.

తెలుగు భాషా సమితి

"పద్మవిభూషణ" శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి నిర్యాణానికి సంతాప సూచకంగా తెలుగు భాషా సమితి కార్యాలయం మూసివేశారు.

శ్రీ కాళేశ్వరరావుగారు తెలుగు భాషా సమితి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. త్వరలో తెలుగు భాషా సమితి తెలుగులో విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించే ప్రయత్నంలో వుంది కూడా.

చల్లపల్లి కాంగ్రెసు

చల్లపల్లి ఎన్నికల కార్యాలయంలో గ్రామ కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి విచారం వెలిబుచ్చుతూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని తీర్మానించారు. స్వర్గీయ కాళేశ్వరరావుగారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

అవతార్ మెహర్ బాబా విజయవాడ సెంటరు

పై సంఘంవారు శ్రీ మాజేటి రామమోహనరావుగారి భవనంలో సమావేశమై, నిష్కళంక దేశ సేవకులు, ఉత్తమ సాహితీవరులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి తమ విచారం ప్రకటించారు. సానుభూతి తీర్మానంచేసి వారి కుటుంబానికి అందజేశారు.

భీమవరంలో హర్తాళ్

ఆంధ్రప్రదేశ్ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయ వార్త తెలియడంతోనే భీమవరంలోని కిరాణ, పచారీ కొట్లు, బంగారు, వెండి, షరాబు కొట్లు, పాఠశాలలు అన్నీ మూసివేశారు. స్థానిక మండల కాంగ్రెసు కమిటీవారు సమావేశం జరిపి స్వర్గీయ కాళేశ్వరరావుగారికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రప్రదేశ్ స్నేహలత

"విశాలాంధ్ర నిర్మాణానికి, దేశాభ్యుదయానికి శ్రీ కాళేశ్వరరావుగారు ఎనలేని కృషి చేసిన మహనీయులు. అనేక రంగాలలో కృషి చేసిన కాళేశ్వరరావుగారు ఒక వ్యక్తి అనడంకన్నా ఒక సంస్థ అనడం బాగుంటుంది. అటువంటి మహనీయుని అస్తమయం దేశానికి తీరని లోటు" అని స్నేహలత పక్షాన కార్యదర్శి శ్రీ టి. ఎస్. రామారావు ప్రకటించారు.

కొత్తపేట కాంగ్రెస్ సేవాదళం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయాని సంతాపం ప్రకటిస్తూ విజయవాడ కొత్తపేట శిల్పాశ్రమం వీధిలో "శ్రీ కాళేశ్వరరావు కాంగ్రెసు సేవాదళం" ఆఫీసులో సభజరిపారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి సంతాపం

"స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన త్యాగధనులు శ్రీ పంతులుగారు. గ్రంథాలయోద్యమ శ్రేయోభిలాషి. శాసన సభాపతిగా పీఠం స్థాపించిన సత్సంప్రయాదాయగర్వకారణం" అని శాసనమండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తిగారు శ్రీ కాళేశ్వరరావుగారికి జోహారు లర్పించారు. స్వర్గీయ కాళేశ్వరరావుగారి కుటుంబానికి తన పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన సానుభూతి సందేశాన్ని అందజేశారు.

విద్యాతీర్థ విద్యార్థి సంఘం

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి విద్యాతీర్థ విద్యార్థి సంఘం తమ గాఢ సంతాపాన్ని ప్రకటించింది. శ్రీ కాళేశ్వరరావుగారు ఆంధ్రదేశానికి, దేశానికి ఎనలేని సేవ చేశారని జోహారు లర్పించింది

ఆంధ్ర కేథలిక్ అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి ఆంధ్ర కేథలిక్ అసోసిఏషన్ తరపున అధ్యక్షులు శ్రీ పూని ఏసుపాదం తమ సంతాపాన్ని ప్రకటించారు.

మోటూరు

జిల్లా పరిషత్ హైస్కూలులో శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సంతాప సభ జరిపారు. శ్రీయుతులు బి. హెచ్. కృష్ణమూర్తి, కోడూరి కుటుంబరావుగార్లు ప్రసంగించారు.

సేలం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి విచారం ప్రకటిస్తూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాండ్‌లూమ్ టెక్నాలజీ (సేలం) ఆంధ్ర విద్యార్థులు సంతాపసభ జరిపారు.

విజయవాడ

స్థానిక శ్రీ సత్యనారాణస్వామి కూరగాయల చిల్లర వర్తక సంఘంవారు సంఘ అధ్యక్షులు శ్రీ కోలా నరసింహంగారి అధ్యక్షత సమావేశమై ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ కాళేశ్వరరావుగారి అస్తమయానికి తమ సంతాపాన్ని ప్రకటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

మిర్యాలగూడెం వర్తక సంఘం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సానుభూతిగా దుకాణాలను మూసివేశారు. వారి ఆత్మ శాంతి కొరకు ప్రార్థనచేసి వారి కుటుంబానికి సానుతాప సందేశం తెలిపారు.

నవ్యాంధ్ర కళాకేంద్రం

సీతాఫలమండి గ్రంథాలయం, నవ్యాంధ్ర కళాకేంద్రం, దాలానంద కేంద్రం, సీతాఫలమండి పురజనుల తరపున గ్రంథాలయం వద్ద శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సంతాపసభ జరుపబడింది.

శ్రీ పి. సిద్దయ్య నాయుడు, సూళ్ళూరుపేట

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ సామర్లకోట



శ్రీ గెడ్డం మహాలక్ష్మి, రాజోలు

అసెంబ్లీ ఎన్నికలలో విజేతలు

శ్రీ ఎ. వి. దీక్షితులు, శ్రీ వి. ఎస్ శర్మ, శ్రీ ఎం. వి.ఎస్. ఎలపతిరావుగార్లు

శ్రీ కాళేశ్వరరావుగారి గుణగణాలను గురించి ప్రసంగించారు. వారి కుటుంబానికి సానుతాప సందేశం అందిస్తూ తీర్మానించారు.

తెనాలి తాపీ పనివారల సంఘం సంతాపం

తెనాలి, మార్చి 4—తెనాలి పట్టణ తాపీ పనివారల సంఘ సభ్యులు శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షతన ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మరణానికి తమ సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

"అమరజీవి అయ్యదేవర"

బందరు సభలో ప్రముఖుల జోహార్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 4— "శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు వ్యక్తిమే కాక సకల విద్యలకు సంస్థ వంటివారు. రాజకీయ దురంధరుడు, సామాజిక జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని యథాతథంగా చిత్రించిన వారు. దేశంలోని పాపపంకితాన్ని తొలగించ యత్నానికి తమ కలాన్ని, కాలాన్ని వినియోగించిన మహనీయుడు, ఆయన భౌతిక కాయం అంతమొందినా అశలు, ఆశయాలు చిరకాలం పర్రిల్లుతవి. అయ్యదేవర అమరజీవి" అని స్థానిక ఇంగ్లీషుపాలెంలోని రత్నానివాసంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో అధ్యక్షత వహించిన శ్రీ దాళ్యం రామానుబయ్య పేర్కొన్నారు. తమ సంతాప సానుభూతులను వారి కుటుంబానికి అందజేశారు.

బందరు పురపాలక సంఘం

బందరు, మార్చి 4— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి మృతికి బందరు పురపాలకసంఘ సభ్యులు అధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావుగారి అధ్యక్షతను సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

శ్రీ కాళేశ్వరరావుగారి మృతికి బందరులో దుకాణాలు సానుభూతి సూచకంగా మూసివేశారు. ప్రయివేటు సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు కూడా మూసివేశారు.

శ్రీ అయ్యదేవరవారిపై తమ కున్న భక్తి ప్రపత్తులను వెల్లడించేందుకు పలు చోట్ల సంతాప సభలు జరిగినవి. అనేక మంది సభ్యులు సంతాప సభలో శ్రీ కాళేశ్వరరావుగారి సాహిత్య జీవితం, రాజకీయ నాయకత్వము, స్వాతంత్ర్య సమరంలో ఆయన గావించిన త్యాగాన్ని ప్రశంసిస్తూ ప్రసంగాలు చేశారు.

విజయవాడ ఫిలిమ్ ఫాన్స్ అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సంతాప సూచకంగా విజయవాడ ఫిలిమ్‌ఫాన్స్ అసోసియేషన్‌వారు సభ జరిపారు. శ్రీ శాస్త్రి, శ్రీ రామకృష్ణరావుగార్లు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ రామచంద్రరావుగారు స్వర్గీయ కాళేశ్వరరావుగారికి జోహారు లర్పించారు.

అనంతపురం పత్రికా విలేకరుల సంతాపం

అనంతపురంలో వున్న వివిధ పత్రికా విలేకరుల సమావేశం శ్రీ పప్పూరి రామాచార్యులగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సానుభూతి ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుతాప సందేశం పంపారు.

కేరళ ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఇ. పి. పౌలస్ మార్చి ఒకటవ తేదీన అసెంబ్లీలో మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు తెలియజేశారు.

ఖాజీపేటలో ప్రాథమిక పాఠశాల భవనం

ఈమని పంచాయతీ అధ్యక్షునిచే శంకుస్థాపన

ఈమని, మార్చి 4—ఖాజీపేటలో ప్రాథమిక పాఠశాల భవనానికి ఈమని పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు గత నెల 14 వ తేదీన శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికై శ్రీ గోపవరపు కోటయ్య 31 సెంట్ల భూమిని దానం చేశారు.

ఈమని పంచాయతీ సమితి 3, 4, 5 స్థాయి సంఘాలు గత నెల 14 వ తేదీన శ్రీ పుతుంబాక శ్రీరాములు అధ్యక్షతననమావేశమై 18 వేల రూపాయల అంచనా ఖర్చుతో ఖాజీపేటలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించాలని తీర్మానించాయి. స్థాయీ సంఘాలు ఈ క్రింది తీర్మానాలు కూడా ఆమోదించాయి:

మున్నంగినుంచి జిడిర్రు మీదుగా పిడపర్తిపాలెంకు 60 వేల రూపాయల ఖర్చుతో ఒక మెటల్ రోడ్డు నిర్మించాలని తీర్మానించారు.

చిలువూరులో ఆరు వేల రూపాయలతో మహిళామండలి భవనాన్ని నిర్మించాలని మరొక తీర్మానం చేశారు.

ఈమనిలో పంచాయతీ ప్రాథమిక పాఠశాల నెలకొల్పడానికై ఏడు వేల రూపాయలతో ఒక భవనం కొనుగోలు చేయాలని, మున్నంగినుంచి పల్లభావురం రోడ్డు ఆరువేల రూపాయలతో ప్రత్యేక మరమ్మతులు చేయాలనికూడా మరి రెండు తీర్మానాలు చేశారు.

భీమవరం, మార్చి4 — స్థానిక జ్యుడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు, అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు శ్రీ సి. బుబ్బారెడ్డిగారు లాకు లస్కరును కొట్టిన నేరానికి కమిడి సహదేవుడు, కొయ్యలగడ్డ చెంచునాయుడు అనువారికి శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

సహదేవునికి పీనల్‌కోడ్ సెక్షన్ 332 క్రింద ఒక సంవత్సరం, సెక్షన్ 323 క్రింద రెండు మాసాలు, కఠిన శిక్ష విధించారు. రెండవ ఫూద్దాయి చెంచునాయుడుకు సెక్షన్ 323 క్రింద రెండు మాసాలు కఠిన శిక్ష విధించారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్ సభలలో "యుగంధర" ఏకపాత్రాభినయానికి ద్వితీయ బహుమతి పొందిన శ్రీ ఎ. వి. జి. కృష్ణమాచార్య (కుంచేరు)

నెల్లూరుమండలంలో ఓటర్లు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని కృతజ్ఞతా ప్రకటన

నెల్లూరు, మార్చి 4—నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి ఈ క్రింది ప్రకటన చేశారు:

"నెల్లూరుజిల్లాలో 17 అసెంబ్లీ స్థానాలకు 14 మంది కాంగ్రెసు అభ్యర్థులను, లోక్‌సభకు ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొని నెల్లూరుజిల్లా ఓటర్లు కాంగ్రెసుపై తమ ప్రబల విశ్వాసాన్ని ప్రకటించారు. ఎన్నికలలో కాంగ్రెసును ఓటరచినందుకు జిల్లా కాంగ్రెసు కమిటీ తరపున నేను ఓటర్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను ఎన్నికయిన సభ్యులందరూ ప్రజల శ్రేయస్సుకై సర్వదా కృషిచేయగలరని జిల్లా కాంగ్రెసు కమిటీ ఈ సందర్భంలో ఓటర్లకు హామీ ఇస్తున్నది."

కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్ళై మార్చి 3వ తేదీ రాత్రి మదురైలో మాట్లాడుతూ, రాష్ట్రశ్రేయస్సుకై ఇప్పటి మిశ్రమ ప్రభుత్వం పూర్తికాలంపాటు పనిచేస్తుందని చెప్పారు.

భీమవరం పట్టణానికి మంచినీటి సప్లయి

కొత్తబడ్జెట్‌లో 58 వేలకుపైగా కేటాయింపు: రహదార్ల అభివృద్ధికి కూడా అవకాశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) భీమవరం, మార్చి 4—

భీమవరం పురపాలకసంఘం మార్చి 2వ తేదీన చైర్మన్ శ్రీ నాచు. వెంకట్రామయ్యగారి అధ్యక్షతను సమావేశమై 1962-63 వ సంవత్సరపు బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించింది.

పట్టణాభివృద్ధికి అవసరమైన పనులకూడ అట్టి దీపాలు ఏర్పాటు చేయడానికి నిమిత్తం కేటాయింపులుచేస్తూ కమిషనర్ రు 10,000 లు ప్రత్యేకించారు.

శ్రీ శంకరరావుగారు వివిధ పద్దుల విపరాలతో సిద్ధం చేసిన బడ్జెట్టును ప్రవేశపెట్టారు.

ఈ బడ్జెట్టు అంచనా ప్రకారం 1962-63 వ సంవత్సరానికి ప్రారంభపు నిల్వ 3,76,036 రూపాయలవరకు వున్నది. ఆ సంవత్సరంలో అన్ని పద్దులకింద 9,24,450 రూపాయల వరకు ఆదాయం రాగా, 11,37,370 రూపాయంవరకు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ఈ పట్టణంలో ముఖ్యావసరమైన మంచినీటి పథకాన్ని ప్రభుత్వం శాంక్షన్ చేసినప్పటికి మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడక పోవడంవల్ల చాల ఇబ్బంది కలుగుతున్నదని పురపాలక సంఘం అభిప్రాయపడింది. అందుచేత ఈ పురపాలక సంఘంలో వున్న మంచినీటి చెరువుల ఒడ్డున "స్ప్రైనర్స్" నూతులను ద్రవ్యించి, అక్కడమాత్రం కుళాయిలు పెట్టించి, చుట్టుప్రక్కల ఆసాములకు మంచినీటి సరఫరా చేయడానికి అవకాశం వున్నట్టు అభిప్రాయపడ్డారు. అందుకు రు 58,700 లు మాత్రం సరిపోవునని కూడా సూచించారు.

రహదార్లు

రహదారుల విషయంలో కొన్ని రోడ్లకు తారువేయాలని, మరి కొన్నింటికి సిమెంటు చేయాలని ప్రతిపాదించారు. అందు నిమిత్తం రు 2,08,000 లు ప్రత్యేకించారు. రోడ్ల నిర్వహణకు మరి 22,500 రూపాయలు కేటాయించారు.

దీపాలంకరణ విషయంలో ఈ పట్టణం దిన దినాభివృద్ధి చెందుతున్నందున పాడుప్రాంతాల్లో రోడ్డుపొడవున "మెర్క్యురీ వాపర్ లైట్లు" పెట్టడానికి, రెస్ట్‌హౌస్‌రోడ్డులో విద్యారంగం విషయంలో ప్రాథమికపాఠశాలలు చాలవరకు అద్దె భవనాలలో వున్నవి. వీటికి, తగు సౌకర్యాలు లేవని భావించి, ఈ పట్టణంలోవున్న కొన్ని ఖాళీ స్థలాలలో కనీసం నాలుగు భవనాలు నిర్మించాలని ఆ సంవత్సరంలో అన్ని పద్దులకింద సూచించారు. అందుకు రు 40,000 లు సరిపోవునని ప్రతిపాదించారు. అంతేకాక ప్రాథమిక పాఠశాలలలో, సెకండరీపాఠశాలలలో కుర్చీలు వగైరా పరికరాలకు, లైబ్రరీ పుస్తకాలను సమకూర్చడానికి రు 10,000 లు కూడా మంజూరు చేశారు.

ఈ పట్టణంలోవున్న ఒకే ఒక పార్కు కూడా సరైన స్థితిలో లేనందున దానిని అభివృద్ధిచేసి దుమసబుబోట్టు కెదురుగా ఒక పార్కు నిర్మించడానికి రు 10,000 లు కేటాయించారు.

ఈ అంశాలన్నిటిలో కూడిన బడ్జెట్టు చాల సంతృప్తికరంగావున్నదని ఒక సభ్యుడు అన్నారు. మొత్తంమీద సభ్యులు అన్ని అంశాలను పరిశీలించి ఏకగ్రీవంగా బడ్జెట్టును ఆమోదించారు.

హనుమాన్‌జంక్షన్‌లో పర్తక సంఘాలస్థాపన

హనుమాన్‌జంక్షన్, మార్చి 4— స్థానిక కిరాణా వర్తకులు, బట్టల వర్తకులు కలిసి సంఘములను ఏర్పాటు చేసుకొన్నారు. కిరాణా వర్తక సంఘానికి శ్రీ పట్టి వెంకటరత్నం, బట్టల వర్తక సంఘానికి శ్రీ నూతలపాటి సుబ్బయ్యగార్లను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

విజయవాడలో జరిగిన రత్నాకర గాత్ర సంగీతం పోటీలో ప్రథమ శ్రేణి ప్రథమ బహుమతి పొందిన కుమారి నేతి ఇందిరాదేవి

ద్వితీయ శ్రేణిలో ద్వితీయ బహుమతి పొందిన ఎమ్.కె.ఎస్. విజయలక్ష్మి

ఆకాశవాణి

మంగళవారం, మార్చి 6

(శక 1883 ఫాల్గుణ 15)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తి రంజని: కాలజ్ఞాన తత్త్వాలు - పి. సూర్యారావు; ఎస్. శివరాం; పి. ఆంజనేయశాస్త్రి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అంబటి పూది శ్రీరామమూర్తి: వయొలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుంచి రిలే), 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుంచి రిలే), 1-00 పేరంటం: అక్కయ్య - నాటిక - హిందీ మాతృక: శ్రీమతి శైలావర్మ; తెనుగు: డి. మంజులత, 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని (హైదరాబాద్‌నుంచి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుంచి రిలే), 8-00 అంబటి పూది శ్రీరామచంద్రమూర్తి: వయొలిన్, 8-30 ఉభయరుతులపరి, 8-45 ఫిల్మ్ సంగీతం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 సుగ్రీవ మైత్రి: హరికథ - దుర్భా వెంకటశాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (640 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడనుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 8-15 సంగీత శిక్షణ (విజయవాడనుంచి రిలే), 7-30 విజయవాడ పలె, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 పాండురంగ పరాకే: సితార్ మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు: కథలు - గాథలు; హిమాలయాలు - రూపకం: కవులు — కావ్యాలు: శ్రీనాథుడు, 12-30 కార్మికుల కార్యక్రమం: చెమ్మలెమ్మ కార్మికా - సంగీత రూపకం, 1-00 గ్యానీ, బృందం: భజన్, 1-15 కె. ఎమ్. బేగ్: తుమ్రీ, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ ఎ పలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని: స్వీయ కవిత - అచంట జానకిరామ్; కథానిక - పోరుకి దక్షిణామూర్తి, 6-30 నగరవాణి: కృష్ణ శల్య సారథ్యములు - ప్రసంగం: కాశీరి వ్యాసమూర్తి, 7-00 తెలుగులో వార్తలు, 7-30 సుగం సంగీత్, 7-45 రేడియో వార్తావాహిని, 8-15 గోత్రం ఉత్తరాలకు జవాబులు, 8-30 శ్రుతిసుధ (సంగీత మాగజైన్ కార్యక్రమం): సంచారిగీతం, ప్రబంధం: దయపుపదం - సమర్పణ: బింబమూరి పద్మరాజు అయ్యంగార్, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 పాండురంగ పరాకే: సితార్, 9-45 గ్యానీ బృందం: భజన్, 10-00 కె. ఎమ్. బేగ్: తుమ్రీ, 10-10 పాండురంగ పరాకే: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె. మ॥ 11-40 హైదరాబాద్ ఎ పలె, 12-10 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 12-30 హైదరాబాద్ ఎ పలె, 2-00 జె. నటరాజన్. సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 హైదరాబాద్ ఎ పలె, 8-00 లయచిత్రం: ఆదితాళం - వి. ఎస్. లక్ష్మీనారాయణన్: పృదంగం, 8-15 హైదరాబాద్ ఎ పలె, 9-15 జె. నటరాజన్, 9-30 హరికథ (విజయవాడనుంచి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 బి. ఎ. చిదంబరనాథన్: వయొలిన్, 8-00 మధుర గీతం. మ॥ 1-00 కదంబం, 1-15 వాద్యగోష్ఠి, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. సా॥ 5-30 ఎమ్. ఎస్. సదాశివ, 7-30 చిత్రగానం, 9-00 సంగీతమాల, 9-15 అద్యాపికా సరస్వతి (తెలుగు కథానికకు హిందీ అనువాదం), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

2,11.3 మీ (1420 కిలోసై)

ఉ॥6-45 మద్రాస్ ఎ పలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి. 7-30 మద్రాస్ ఎ పలె, 8-00 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధురగీతం. సా॥ 5-50 స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 ఎస్, లంగమణి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గోటువాద్యం: నిలయ విద్వాంసుడు, 7-45 మద్రాస్ ఎ పలె, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 షేక్స్‌పియర్ నాటకం (ఆంగ్లం), 10-00 బవరాజ్ రాజగురు, 10-30 ప్రసార సమాప్తి.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్ మార్చి 3—మున్సిప

భీమవరం పురపాలక సంఘం

రద్దుపరచరాదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, మార్చి 4—భీమవరం పురపాలక సంఘం మార్చి 2 వ తేదీ సాయంకాలం శ్రీ నాయుడు వెంకట్రాపయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఈ పురపాలక సంఘాన్ని ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయాలని 41 వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వం జారీచేసిన నోటీసును గురించి చర్చించింది.

ప్రభుత్వం నోటీసుకు సమాధానాన్ని తయారు చేయడానికి నియమించిన ఉపసంఘం పంపు నిర్ధరచేసిన నివేదికను కూడా చర్చించారు.

ఆ నివేదికలోని ముఖ్యాంశాలు ఇవి:

1. ప్రభుత్వం జారీచేసిన నోటీసులో పురపాలక సంఘం కొన్ని అవకతవకలు చేసినట్టు ఆరోపించారు. అయితే, అట్టి అవకతవకలు పురపాలక సంఘంవారు చేయలేదు వాటిని చైర్మన్ మాత్రమే చేశారు. అందుకు సంఘం బాధ్యత వహించదు.

2. ఈ సంఘ సమావేశాలు వాయిదాపడ్డందువల్ల సంఘ వ్యవహారాలు నిలుపుదల కాలేదు. చైర్మన్ చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ తనకుగల హక్కులను దుర్వినియోగపరచినందుకు అసమ్మతి సూచనగా సంఘ సమావేశాలు వాయిదా పడినవి

3. అయినప్పటికీ ఆయా సమావేశాలలో వాయిదాపడిన అంశాలన్నీ ఆ తర్వాత జరిగిన సమావేశాలలో పరిశీలించి తీర్మానించడం జరిగింది.

4. చైర్మన్ ఎన్నికలో పోటీ చేసిన శ్రీ పురుషోత్తం నాగభూషణంగారు ఓడిపోయి శ్రీ వెంకట్రాపయ్యగారు లాట్లు తో గెలుపొందినప్పటికి సదరు రెండేళ్ళపైగా కౌన్సిల్‌లో ఎట్టి భేదాభిప్రాయాలు లేకుండా వ్యవహారాలు సక్రమంగా నిర్వహించిన దినవి

5. చైర్మన్ సరిగా వ్యవహరించనందువల్ల కొన్ని సమావేశాలు వాయిదా పడినవి.

6. ఇటీవల కౌన్సిల్‌వారు ఆమోదించిన విశ్వాస రాహిత్య తీర్మానాన్నబట్టి చైర్మన్ తొలగింపు జరుగుతున్నందువల్ల ఇక ముందు కౌన్సిల్ లో ఏ విధమైన కార్యక్రమానికి అవకాశం వుండదు. కావున ఈ పురపాలక సంఘాన్ని రద్దుపరచవలసిన అవసరం లేదు.

ఈ నివేదికను పరిశీలించిన తర్వాత ఓటింగ్‌కు పెట్టగా 17 మంది సభ్యులు అనుకూలంగా, చైర్మన్‌తో సహా నలుగురు సభ్యులు వ్యతిరేకంగా ఓటు చేశారు. పెద్దాపురం అభిప్రాయం ప్రకారం ఈ నివేదికను సంఘం ఆమోదించింది. పురపాలక సంఘాన్ని రద్దు పరచకుండా నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నిర్ణయించారు

అమెరికన్ రోదసీ యాత్రికుడు, కర్నల్ జాన్ గ్లెన్



అమెరికన్ రోదసీ యాత్రికుడు జాన్ గ్లెన్ (రోదసీ యాత్ర సందర్భంలో ధరించిన ప్రత్యేకపు దుస్తులలో)

రోదసీ యాత్రకు అనువైన దుస్తులు ధరించి రాకెట్ వద్దకు బయలుదేరి వెడుతున్న జాన్ గ్లెన్, ఆయన పేసక రోదసీ వైద్యుడు డాక్టర్ విలియం థగ్లస్



అంతరిక్షయాత్రకు తనను తీసుకుపోనున్న రాకెట్ ముందు జాన్ గ్లెన్



అట్లాస్ రాకెట్ పైభాగాన అమర్చిన మెర్క్యురీ రోదసీ నౌకలో ఎక్కుతున్న రోదసీ యాత్రికుడు జాన్ గ్లెన్

జాన్ గ్లెన్ కుటుంబం: కుమారుడు డేవిడ్, కుమార్తెలు, శ్రీమతి గ్లెన్, జాన్ గ్లెన్

నిరాయుధీకరణ సభ జయాపజయాలు

తనిఖీ విషయంలో రష్యా నిర్ణయంపై ఆధారపడి వున్నవని లార్డ్ హోం ప్రకటన

న్యూ కాజిల్, మార్చి 4—

జెనీవాలో జరుగనున్న నిరాయుధీకరణ సంప్రదింపులను గురించి బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం నిన్న ఇక్కడ మాట్లాడుతూ తనిఖీ గూఢచారి చర్యలంటిది కాదని రష్యా గుర్తించి నప్పుడు ఆ సంప్రదింపులు సఫలమౌతాయని చెప్పారు.

కన్సర్వేటివ్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ 18 రాజ్యాల నిరాయుధీకరణ సభ జయాపజయాలు రష్యా నిర్ణయంపై ఆధారపడి వున్నాయని ఆయన చెప్పారు.

నిరాయుధీకరణపై తనిఖీ అవసరమని, దానికి రష్యా అంగీకరిస్తే ఆ సంప్రదింపులు సఫలమౌతాయని ఆయన చెప్పారు. ఆ తనిఖీలో ఈ క్రింది మూడు అంశాలు వున్నవని ఆయన వివరించారు.

1. విధ్వంసం చేయడానికి అంగీకరించిన ఆయుధాలను వాస్తవానికి విధ్వంసం చేసినదీ లేనిదీ తనిఖీ చేయడానికి, వైన్యాన్ని లగ్గించినదీ లేనిదీ తెలుసుకొనడానికి.

2. ధ్వంసం చేయబడిన ఆయుధాలు స్వదేశానివో లేక తన మిత్ర దేశాలవి సంభవించినవో పరిశీలించడానికి.

3. ఇంకా మిగిలివున్న ఆయుధాలను పరిశీలించడానికి.

ఈ విధమైన తనిఖీకి బ్రిటన్, అమెరికాలు అంగీకరించినవని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ సంబంధాలలో రష్యా అనుసరిస్తున్న ద్వంద్వ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ రష్యా ఉత్తర వియత్నాంలో కొంత మందికి సైనిక శిక్షణ గరపుతున్నదని వారు ఏడాదికి రెండువేలమంది దక్షిణ వియత్నాం ఉద్యోగులను హత్య చేస్తున్నారని లార్డు హోం చెప్పారు.

బెర్లిన్ సమస్యపై ఒక ఒడంబడిక కుదుర్చుకోవాలని చెబుతూ బెర్లిన్ మధ్యలో రష్యా గోడ నిర్మించిందని, విమాన రాకపోకలకు అవరోధం కల్పించిందని ఆయన విమర్శించారు.

అణ్వస్త్ర పరీక్షలపై కెనెడీ ప్రకటన

బ్రిటిష్ ప్రభుత్వం సమర్థన

లండన్, మార్చి 4—అణ్వస్త్ర పరీక్షలను పునఃప్రారంభించడానికి తాము నిశ్చయించినట్టు ప్రెసిడెంట్ కెనెడీ చేసిన ప్రకటనలో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ సమస్యపై బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలమధ్య సంప్రదింపులు జరిగినవని బ్రిటిష్ విదేశాంగశాఖ తన ప్రకటనలో వివరించింది.

ప్రెసిడెంట్ కెనెడి పెరివిజన్‌లో ప్రసంగించిన వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం పై ప్రకటన జారీ చేసింది. కెనెడి నిర్ణయంలో రెండు లక్ష్యాలు వున్నవని బ్రిటిష్ ప్రభుత్వం ఆ ప్రకటనలో పేర్కొన్నది.

ఆయుధ సంపత్తి ఉభయ శక్తి కూటాల మధ్య సమానంగా వుండేటట్టు చేయడానికి, ప్రపంచంలో స్వారంత్ర్య పరిరక్షణకు ఈ ప్రయోగాలు అవసరమని బ్రిటిష్ ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

అమెరికా నిర్ణయంపై వచ్చే సోమవారం నాడు కామన్స్ సభలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఒక ప్రకటన చేస్తారని కూడా ఆ ప్రకటనలో తెలియజేసింది.

అమెరికా వచ్చే జూన్ నెలలో క్రిస్మస్ దీవులలో అణ్వస్త్ర పరీక్షలు జరపవచ్చునని నిన్న రాత్రి ఇక్కడ ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

ఈ లోపుగా పసిఫిక్ సముద్రంలోని జాన్‌సన్ దీవిలో అమెరికా అణ్వస్త్ర పరీక్షలు జరుపుతుందని అనుకొంటున్నారు

కెనెడి ప్రతిపాదనపై రష్యా విమర్శ

లండన్, మార్చి 3—అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై కెనెడి చేసిన కొత్త ప్రతిపాదనలో రష్యాను అపఖ్యాతి పాలుచేసి తాను ఏదో సాధించవలెనన్న ధోరణి వుందని రష్యా నిన్న ఆరోపించింది.

ప్రపంచం ముందు తాను నిజాయితీ పరుడనని నిరూపించుకొనడానికి కెనెడి ఒక వ్యర్థ ప్రయత్నం చేశారని సోవియెట్ వార్తా సంస్థ టాస్ ప్రకటనలో వివరించింది.

అణ్వస్త్ర పరీక్షలకు అమెరికా సన్నాహాలు

పసిఫిక్ సముద్రతీరానికి సైనికుల పయనం

వాషింగ్టన్, మార్చి 4—పసిఫిక్ సముద్రంలో అణ్వస్త్ర పరీక్షలు జరపడానికి అవసరమైన సన్నాహాలు చేసే నిమిత్తం దాదాపు 12 వేలమంది సైనికులను, యుద్ధ నౌకలను, విమానాలను అమెరికా పంపిస్తున్నదని విశ్వసనీయ వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు.

గత డిశంబర్‌లో బెర్ముడా లో ప్రెసిడెంట్ కెనెడి, ప్రధాని మాక్మిలన్‌లు జరిపిన సంభాషణల పర్యవసానం ఈ ప్రత్యేక సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

ఈ సైనిక దళంలోని కొన్ని దళాలు ఇంతకుముందే జాన్‌స్టన్, క్రిస్మస్ దీవులకు వెళ్ళాయనికూడా వారు తెలియజేశారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికపై రష్యా సంతకం చేయకపోతే అమెరికా వారాంతంలో అణ్వస్త్ర పరీక్షలు జరుపుతుంది.

భద్రతాసంఘానికి క్యూబా నిరసన

అమెరికాపై తన ఆరోపణలను చర్చించనందుకు

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 — తన స్వప్రయోజనాలలో అమెరికా జోక్యం కలిగించుకొంటున్నదన్న తన ఆరోపణలను భద్రతా సంఘం ఈ వారం చర్చించనందుకు క్యూబా తన నిరసన తెలియచేసింది. క్యూబా నిరసన లేఖను నిన్న ఇక్కడ విడుదలచేశారు.

భద్రతా సంఘం ఎజెండా నుంచి తమ ఫిర్యాదును దూరంగా పుంచడానికి అమెరికా మిత్రదేశాలు సహాయపడ్డాయని క్యూబా ప్రతినిధి విమర్శించారు.

క్యూబా ఆరోపణలను జనరల్ అసెంబ్లీలో చర్చించి, తిరస్కరించడం జరిగింది. ఇప్పుడు భద్రతా సంఘం ప్రచార ఎత్తుగడలకు రాజీపడ్డదని బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ దుయ్యబట్టారనడం భద్రతా సంఘంలో పేర్కొన్నారు.

ఒక ఫిర్యాదును పరిశీలించకుండానే కొన్ని దేశాలు తిరస్కరించేటట్టు చేయడం వల్ల ఒక అదాంధసీయమైన సంప్రదాయం ఏర్పడిందని క్యూబా ప్రతినిధి తన కొత్త లేఖలో విమర్శించారు.

కాశ్మీర్ లోయలో ఎన్నికలు

బహిష్కరణకు డి. ఎన్. సి. నిర్ణయం

జమ్మూ, మార్చి 4—మార్చి 15 వ తేదీన కాశ్మీర్ లోయలో జరగనున్న ఎన్నికలను బహిష్కరించడానికి డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నిశ్చయించింది. ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ పియారా సరాఫ్ నేడిక్కడ ప్రకటనచేస్తూ జమ్మూ ప్రాంతంలో జరిగిన ఎన్నికలలో రాష్ట్రప్రభుత్వం కొన్ని అక్రమపద్ధతులను అవలంబించిందని, అందువలన ఎన్నికలపై ప్రజల విశ్వాసం సడలిందని చెప్పారు.

కాశ్మీర్‌లోయ ప్రాంతంలో ఎన్నికలు సక్రమంగా జరుగగలవన్న ఆశ ఏ మాత్రం కనిపించడం లేదని కూడా శ్రీ సరాఫ్ తెలియజేశారు.

నేపాల్ పోలీసులచే మాజీ ఉపప్రధాని గృహం స్వాధీనం

ఖట్మండూ, మార్చి 4— నేపాల్ మాజీ ఉపప్రధాని జనరల్ సుబర్న సంషేర్, మరి 75 మంది గృహాలను పోలీసులు నిన్న స్వాధీనం చేసుకొని నీలువేశారు.

రాజు మహేంద్రను వ్యతిరేకిస్తున్నారని ఆరోపించబడి, ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందివున్న ఈ 76 మంది 21 రోజులలోగా నేపాల్ తిరిగిరావాలనీ ఆ విధంగా జరగని పక్షంలో వారు తమ ఆస్తులను నష్టపోతారని నేపాల్ ప్రభుత్వం గత శుక్రవారం ప్రకటించింది.

న్యూగినీ వివాదంపై చర్చలు

అవకాశాలు హెచ్చినవని డచ్ ప్రధాని ప్రకటన

హేగ్, మార్చి 4—నేడిక్కడ నాలుగు గంటలపాటు తమ మంత్రివర్గం ప్రత్యేక సమావేశం జరిగిన తర్వాత డచ్ ప్రధాని ప్రొఫెసర్ డాన్ ఇ. డి. క్వె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, న్యూగినీ వివాదంపై ఇండోనీసియన్-డచ్ చర్చలకున్న అవకాశాలు పెరిగినవని తెలిపారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానాలిస్తూ ఈ విషయంలో ఇటీవల అమెరికా చేసిన కృషి చాల ప్రధానమైనదని అనడంలో సందేహంలేదని ఆయన అన్నారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ కూటం

పునరుజ్జీవం చేయాలని అమెరికాకు, థాయిలాండ్ విదేశాంగమంత్రి విజ్ఞప్తి

వాషింగ్టన్, మార్చి 4—ఆగ్నేయ ఆసియా రక్షణకూటమును పునరుజ్జీవంచేసే ప్రతిపాదనలను పరిశీలించ వలసిందిగా థాయిలాండ్ విదేశాంగ మంత్రి శ్రీ థనత్ ఖోమన్ నేడు అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

ఈ కూటంలోని ఒక రిద్దరు వ్యతిరేకించి నప్పటికీ కమ్యూనిస్టు కవ్వింపు చర్యలను ఎదుర్కొనడానికి వీలు కల్పించడానికి థాయిలాండ్ ప్రతిపాదనలను తాను తీసుకొని వస్తానని ఆయన అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్‌తో చర్చలు జరిపిన తరువాత అన్నారు.

ఆగ్నేయాసియా పరిస్థితిని తాను, అమెరికా విదేశాంగమంత్రి ఇంకా పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

స్వదేశం రావడానికి ఫిజీ వింతపరతు

"రక్షణ ఏర్పాట్లు" కావాలట

లండన్, మార్చి 4—నాగ రిపబ్లికు నాయకుడు ఎ. బడ్. ఫిజీ తాను నాగభూమికి తిరిగి రావడానికి ప్రభుత్వం తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని ఇక్కడి భారత హైకమిషనర్ కార్యాలయానికి ఒక దరఖాస్తు పంపారని తెలియవచ్చింది.

నాగాతివారి అంతర్గత వివాదాలను గురించి చర్చించి పరిష్కరించుకొనే నిమిత్తం అఖిలపక్ష సభను ఏర్పాటు చేయడానికి తాను భారతదేశం వెళ్ళడానికి అనుమతించి తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని తన దరఖాస్తులో కోరాడట.

శ్రీ సర్వారాయ సుగర్స్ లిమిటెడ్
11—A/4, మౌంట్‌రోడ్, మద్రాసు-2

ప్రకటన

1. 1961 సెప్టెంబర్ 30 వ తేదీ సంవత్సరాంతానికి ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్, ఆడిటెడ్ బాలన్స్ షీట్, దానికి సంబంధించిన ఆడిటర్ల రిపోర్టు, డైరెక్టర్ల రిపోర్టు పరిశీలించి అమోదించుటకు, (2) రొటేషన్ పద్ధతిపై పదవీ విరమణ చేయనున్న డైరెక్టర్ల స్థానంలో డైరెక్టర్లను ఎన్నుకొనుటకు, (3) ఆడిటర్లను నియమించి వారి వేతనం నిర్ణయించుటకు, (4) కంపెనీ సభ్యులకు విడిగా పంపబడిన అయిదవ వార్షిక నివేదిక నోటీసులో తెలియజేయబడిన ప్రత్యేక వ్యవహారాలను పరిశీలించుటకు, కంపెనీ అయిదవ వార్షిక సర్వసభ్య సమావేశం, రిజిస్టర్డు ఆఫీసు, 11-A/4, మౌంట్‌రోడ్, మద్రాసు-2 లో 1962 సంవత్సరం మార్చి 28 వ తేదీ బుధవారం ఉదయం 10-30 గంటలకు జరుగగలదని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

మీటింగులో పెట్టవలసిన ప్రత్యేక తీర్మానం విషయంలో 1956 కంపెనీల చట్టంలోని 173 సెక్షన్ ప్రకారం అవసరమైన వివరణ పత్రములు, సభ్యులకు పంపబడిన నోటీసులలో చేర్చబడినవి.

సమావేశానికి హాజరై ఓటుచేయగల హక్కువున్న ఏ సభ్యుడైనను, తన తరపున హాజరై ఓటుచేయడానికి ఎవరినైనా ప్రాక్సీగా నియమించుకొనవచ్చును. ప్రాక్సీ సభ్యుడు కానవసరములేదు. సమావేశానికి హాజరుకాబోయే ప్రాక్సీలు, సమావేశానికి 48 గంటలు ముందుగా, కంపెనీకి తెలియజరచాలి.

షేర్ ట్రాన్సఫర్ పుస్తకాలు, సభ్యుల రిజిస్ట్రేషను 1962 మార్చి 14 నుంచి 28 వ తేదీవరకు, రెండురోజులు కలిపి మూసివేయబడతాయి

బోర్డు ఉత్తర్వున,
సర్వారాయ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్ తరపున,
(సం)ఎస్. బి. పి. వి. చలపతిరావు,
డైరెక్టర్ మేనేజింగ్ ఏజంట్స్,
మద్రాసు 26-2-1962.

వర్గీకృత ప్రకటన

రెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటికి. సభ్యుల టిక్కెట్టులు, బుక్ పోకెట్ కార్డులు, బుక్ పోకెట్టులు చేయుటకు నీలువేసిన రెండర్లు యీ క్రింద సంతకము చేసినవారిచే 12-3-'62 తేదీ సాయంత్రము 6 గంటల వరకు తీసుకొనబడును. రెండరుతోపాటు రు 50-00 (అక్షరాల ఏబది రూపాయిలు) ధరావత్తు చెల్లించవలెను. పూర్తి వివరములు, షరతులు ఆఫీసునుండి తెలుసుకొనవలయును.

(సం) సి. గోవిందరావు, సెక్రటరీ,
లోకల్ లైబ్రరీ అథారిటీ,
పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

చందోలు పంచాయతీ అధ్యక్షునిపై కేసు

పొన్నూరు కోర్టులో పోలీసులచే చార్జిషీట్ దాఖలు

పొన్నూరు, మార్చి 4—దాపట్ల పంచాయతీ సమితి, చందోలు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ షేక్ నజ్జూన్, మరి కొంతమంది కలసి ఏడుగురు మూడుమమ్మ, మరియమ్మలకు చెందిన పొలాలలోనికి అక్రమంగా ప్రవేశించి పైరులను దోచుకొని పోయినట్టు పోలీసులు ఆరోపించారు.

కాంగ్రెసు గెలుచుకున్న రెండు కమ్యూనిస్టుల స్థానాలు

నగరం, రాజోలులలో ప్రజల అపూర్వోత్సాహం

అందాజీపేట, మార్చి 4—కిందటి రెండు ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలిచిన నగరం అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఈ సారి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నర్రాల గణేశ్వరరావు అత్యధికమైన మెజారిటీతో విజయాన్ని పొందడంతో ప్రజలు అపూర్వ ఆనందోత్సాహాలతో ప్రతి గ్రామంలో విజయోత్సవాలు జరుపుకున్నారు.

శ్రీ గణేశ్వరరావు ప్రతి గ్రామానికి వెళ్ళి ఓటర్లను కలుసుకొని తమ విజయానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞత తెలియ జేశారు.

కిందటి రెండు ఎన్నికలలో కమ్యూనిస్టులు చేజిక్కించుకున్న రాజోలు నియోజకవర్గంలో కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గట్టం మహాలక్ష్మి విజయాన్ని పొందారు.

శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, మార్చి 4—రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ బొంబాయినుంచి రేపు ఇక్కడకు తిరిగివస్తారు.

పాలం విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం ఇవ్వడానికి ఆయన అభిమానులు ప్రయత్నాలు జరుపుతున్నారు.

"రొడీషియా సమాఖ్య స్వేచ్ఛతో సహించదు"

సర్ రాయ్ వెలెన్‌స్కీ బూకరింపు

సాలిస్బరీ, మార్చి 4—

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ ప్రాంతాలను ఛిన్నాభిన్నంగా విడదీసే పదతిని సహించబోమని ఫెడరేషన్ ప్రధాని సర్ రాయ్ వెలెన్‌స్కీ పునరుద్ఘాటించారు.

లండన్‌నుంచి తిరిగిరాగానే ఆయన నిన్న ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఫెడరేషన్ విచ్ఛిత్తికి బలప్రయోగం జరిగితే, దాన్ని తాము బలప్రయోగంతోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

ఫెడరేషన్ విచ్ఛిత్తికి బ్రిటన్ బలప్రయోగం చేయబోడనే తాను ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

విమానాశ్రయంలో పెక్కుమంది శ్వేతజాతీయులు ఆయనకు స్వాగతమిచ్చారు. ఒక్క ఆఫ్రికన్ జాతీయవాదికూడా హాజరుకాలేదు.

సర్ రాయ్ వెలెన్‌స్కీ విలేకరులతో ఇంకా ఈ క్రింది విషయాలు చెప్పారు:

"ఉత్తర రొడీషియాపై బ్రిటిష్ మంత్రి సర్ నిర్ధియాన్ని మార్చించడానికి నేను లండన్ వెళ్ళినట్టు ఇక్కడ ప్రజలు అనుకుంటున్నారు. అది సరికాదు.

"నేను ఇక్కడినుంచి బయలుదేరకముందే అక్కడ నిర్ణయం జరిగిందని నాకు తెలుసు.

"ఉత్తర రొడీషియా భవిష్యత్తుపై ఏదైనా నిర్ణయం చేసేముందు నా అభిప్రాయాలు కూడా తెలుసుకొనాలని ఈ ఏడాదిలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని నేను రెండుసార్లు కోరాను. కాని రెండుసార్లుకూడా వారు నాకు సమాధానమైన ఇవ్వలేదు.

"రొడీషియా సమాఖ్య భవిష్యత్ సమస్యపై "తాడో, పేడో" తేల్చుకొనడానికి నేను సిద్ధంగా వున్నాను."

కేరళ కార్యక్రమంత్రి శ్రీ కె. టి అచ్యుతన్ మార్చి 3వ తేదీన రాష్ట్ర ఉద్యోగ సలహాసంఘం సమావేశంలో మాట్లాడుతూ కేరళలో ఇప్పటి ఉద్యోగ పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారని తిరువేంద్రం వార్త.

న్యూయార్క్‌లో రెండు వేలమంది ప్రదర్శన

అణ్వస్త్ర ప్రయోగాలపై కెనెడీ ప్రకటనకు నిరసనగా

న్యూయార్క్, మార్చి 4—అమెరికా అధ్యక్షుడు కెనెడి వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలను జరపడానికి తిరిగి నిశ్చయించినందుకు సుమారు రెండు వేలమంది అన్నిరకాల ఆయుధ ప్రయోగాలను నిషేధించాలని కోరుతూ, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఇక్కడి టైమ్స్ స్క్వేర్‌లో నిన్న బైఠాయింపు ప్రదర్శనం చేశారు

ఈ ప్రదర్శనం పలన రాకపోకలు బంద్ అయినాయి.

బైఠాయింపు ప్రదర్శనం చేసిన వారిలో కొంతమందిని పోలీసు వ్యానులలోకి బలవంతాన ఎక్కించారు.

ఈ విధంగా పోలీసులు ప్రదర్శకులను వ్యానులలో ఎక్కించుతున్నందుకు వారు "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు.

ఒరిస్సా రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులను త్వరితంగా అభివృద్ధి చేయడానికి సంబల్‌పూర్ జిల్లాలోని పదహేను బ్లాకులలో ఎనిమిది రాబోయే అభివృద్ధి కార్యక్రమం, వచ్చే ఆర్థిక సంవత్సరారంభం నుంచి అమలుజరుపబడగలదని, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శాసనసభలో మార్చి 3 వ తేదీన చెప్పారు.

మార్చి 11 వ తేదీన అల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందం

—ఫ్రెంచి అధికారవర్గాల ఆశాభావం

పారిస్, మార్చి 4—

అల్జీరియా యుద్ధవిరమణ ఒప్పందంపై మార్చి 10, 11 తేదీలలో సంతకాలు జరగవచ్చునని ఫ్రెంచి అధికారవర్గాలవారు ఆశాభావం వ్యక్తంచేశారు.

రేపు మంగళవారం నాడు ఏవియన్‌లో ఈ విషయమై రుదిసంధానలు జరగనున్నవి.

ఈ సంభాషణల ఫలితంపై త్వరలోనే ఫ్రెంచి ప్రభుత్వం, అల్జీరియా విమోచన సోద్యమం ప్రతినిధులు ఒక ప్రకటన చేస్తారట.

ఇది యిలా వుండగా అల్జీరియాలో దౌర్జన్యచర్యలు జరుగుతునే వున్నవి. మొన్న అల్జీరియా అంతటా జరిగిన సంఘటనలలో మొత్తం 57 మంది మరణించారు. 31 మంది గాయపడినారు.

వీరిలో 44 మంది ముస్లిములు, 11 మంది యూరపియన్లు. గాయపడినవారిలో 58 మంది ముస్లిములు, 23 మంది యూరపియన్లు.

నిన్న అల్జీరియాలో దౌర్జన్య చర్యలలో మరణించిన వారి సంఖ్య 33. ఈ సంఘర్షణలో క్షతగాత్రులైన వారి సంఖ్య 71.

కాసబ్లాంకా రాజ్యాల శిఖరాగ్ర సభకు ప్రయత్నాలు

ఆరు "కాసబ్లాంకా" రాజ్యాల శిఖరాగ్ర సభ ఏర్పాటు చేసే విషయమై చర్చించే నిమిత్తం నిన్న కయిరోలో మాలి, ఘనా, గినీ, మొరాక్కోల రాయబారులు, అరబ్ రిపబ్లిక్, అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమైనారు. అల్జీరియా స్వాతంత్ర్యం మొదలైన విషయాలను చర్చించే ఈ సభ మార్చి మూడవ వారంలో కయిరోలో జరుగుతుందిట.

క్యూబాలో తీవ్ర ఆహార కొరత

బ్రిటిష్ విలేకరి వెల్లడి

మియామి, (ఫ్లారిడా), మార్చి —4 క్యూబాలో తీవ్ర ఆహార కొరత ఏర్పడిందని ఒక బ్రిటిష్ జర్నలిస్టు నిన్న తెలియజేశాడు

హవానాలో వారం రోజులు పర్యటించి వచ్చిన "లండన్ డెయిలీ టెలిగ్రాఫ్" విలేకరి రిచర్డ్ బీస్టన్ క్యూబాలో క్రిమి సంహారమందు, చక్కెరతప్ప మరేమీలేదని పేర్కొన్నారు.